
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 24 మే 2023



ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతన్నలు



నవతెలంగాణ చిలిపిచేడ్

వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ మంగళవారం చండూర్ చౌరస్తాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, సోమక్కపేట సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ధర్నా చేశారు. వడ్ల కాంటా పెట్టకపోవడంతో, లారీలు రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి తాసిల్దార్ ముసాదిక్ చేరుకొని రైతులతో అదనపు కలెక్టర్ రమేష్, ఆర్డీవో సాయిరాం తో ఫోన్ మాట్లాడి పది రోజుల్లో మొత్తం అన్ని సెంటర్లలో ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. రైతులు రోడ్డుపై ధర్నా చేయడంతో ఒక గంట పాటు రాకపోకలు ఇబ్బందిగా మారాయి. ఈ కార్యక్రమంలో విఠల్ రెడ్డి, శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జంగారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సుధాకర్, భగవంతు రెడ్డి, చిట్కుల్ మాజీ సర్పంచ్ భూమయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ జమదగ్ని వివాహం



నవతెలంగాణ-తొగుట

కొలిచిన వారికి కొంగు బంగారమై కోర్కెలు తీర్చే మహిమగల్ల రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళ వారం మండలంలోని పెద్ద మసాన్ పల్లి గ్రామంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో కల్యాణోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. గ్రామ,వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు.35 సంవత్సరాలుగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తుంటారు.ఆయా గ్రామాల నుండి విచ్చేసి భక్తులు వారి కోర్కెలు ఎల్లమ్మ దీవెనతో సఫలం కావడంతో ఏళ్ల మొక్కు లు తీర్చుకుంటున్నారని భక్తుల అభిప్రాయం.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ్ సంఘం సభ్యులు, వారి బంధు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు.

పులిగుట్ట తండా యువకుడి అదృశ్యం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట ఉమ్మడి మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పులిగుట్ట తండాకు చెందిన కరంటోడు శ్రీనివాస్ వయసు 22 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం ,ఇతను మే 11వ తేదీ ఉదయం నుండి కనిపించడం లేదనీ తండ్రి కారంటోడు విట్టల్ చేగుంట పోలీస్ స్టేషన్లో మంగళవారం నాడు ఫిర్యాదు చేశాడు విట్టల్ కు ముగ్గురు కుమారులు, ఒక కూతురు, చిన్న కుమారుడు శ్రీనివాస్ వివాహం కాలేదు 5, 6 ఎత్తు, తెలుపు రంగు, నలుపు రంగు షర్ట్, జీన్స్ ప్యాంటు, ధరించి ఉన్నాడు, తండ్రి విట్టల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు చేగుంట ఎస్ఐ ప్రకాష్ గౌడ్ గారు తెలిపారు.

నిషేధిత వస్తువులు తరలిస్తే చర్యలు



నవతెలంగాణ జహీరాబాద్

నిషేధిత వస్తువులు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ వి.రఘు హెచ్చరించారు. కర్ణాటక, మహారాష్ట్రల నుండి రాష్ట్రంలో నిషేధిత అక్రమ మద్యం మాదకద్రవ్యాలను రైళ్లలో తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా ఎస్పీ రమణ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ వి.రఘు ఆధ్వర్యంలో ఎక్సైజ్, స్థానిక పోలీసులు జహీరాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో మంగళవారం తనిఖీలు చేశారు. మన్‌మాడ్ ఎక్స్ప్రెస్, నాందేడ్ ఎక్స్ప్రెస్‌లను తనిఖీ చేశారు. మహారాష్ట్రలో తయారు చేసిన నాలుగు మద్యం బాటిళ్లను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. గోవా నుంచి వచ్చే ట్రైన్‌లలో అక్రమ మద్యాన్ని తరలిస్తున్నట్లు పోలీస్ అధికారులకు సమాచారం ఉందన్నారు. మాదకద్రవ్యాలతో పాటు నిషేధిత వస్తువులన్నింటినీ అక్రమార్కులు ట్రైన్‌ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు తేలడంతోనే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ సారథ్యంలో ఎక్సైజ్ సిబ్బంది ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రతిబోగీలో ఎక్సైజ్ పోలీస్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సీఐ తోట భూపతి, రూరల్ సీఐ వెంకటేష్, జహీరాబాద్ చిరాకుపల్లి, కోహీర్, ఝరాసంగం, రాయ్కోడ్, హద్నూర్ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్

నవతెలంగాణ-పటాన్‌చెరు



వీఓఏల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ అన్నారు. వీవోఏలు గత 36 రోజులుగా చేస్తున్న సమ్మె శిబిరానికి మంగళవారం వెళ్లి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీవోఏలు చేస్తున్న సమ్మె డిమాండ్లు న్యాయమైనవే అన్నారు. గత 36 రోజులుగా సమ్మె చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. ఎన్నో రకాల పనులు చేస్తున్న వారికి రూ.3900 వేతనం మాత్రమే ఇవ్వడం సరికాదన్నారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు కనీస వేతనం రూ.26 వేల చెల్లించాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి వెంటనే వీవోఏల రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరపాలన్నారు. వీవోఏల కలెక్టరేట్‌ల ధర్నా కార్యక్రమంలో లాఠీఛార్జి చేయడం దారుణమన్నారు. గతంలో వీఆర్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ ఉద్యోగులు అనేక పోరాటాలు చేసి తమ డిమాండ్లను సాధించుకున్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. సమస్య పరిష్కరించకుంటే.. సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు,వి వో ఏ లు గీత, నాగరాణి, శ్రీకల,కవిత, సుజాత పాల్గొన్నారు.

ముదిరిన మున్సిపల్ తగాదా

- చైర్‌పర్సన్‌పై వ్యతిరేక గ్రూపు ఆరోపణలు
- కౌన్సిల్ సమావేశంలో రెండు గ్రూపుల రసాభాస
- పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన మున్సిపల్ పోరు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిన శ్రీకాంత్
- ఎటూ తేల్చలేకపోతున్న చింత

సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గం రెండుగా చీలింది. బీఆర్ఎస్‌కు చెందిన చైర్‌పర్సన్ వర్సెస్ వ్యతిరేక గ్రూపు నువ్వానేనా అన్నట్లుగా తగాదా పడుతున్నారు. అవినీతికి పాల్పడుతున్నావంటూ చైర్‌పర్సన్‌ను టార్గెట్ చేస్తూ ఆమె వ్యతిరేక కౌన్సిలర్లు ఆరోపణలు చేస్తున్నారు. కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. ఒకర్నొకరు తోసుకోవడం, మాటలు తిట్టుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు సైతం పెట్టుకునే వరకు వెళ్లింది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశం ప్రారంభంలోనే బీఆర్ఎస్‌లోని రెండు గ్రూపులకు చెందిన కౌన్సిలర్లు మాటల యుద్ధానికి దిగారు. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి అవినీతికి పాల్పడుతున్నారంటూ ఆమె వ్యతిరేక గ్రూపుగా ఉన్న కౌన్సిలర్లు విమర్శలు చేశారు. చైర్‌పర్సన్ దిగిపోవాలంటూ డిమాండ్ చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. మున్సిపాలిటీలో బినామీల పేరిట వేతనాలు తీసుకున్నారంటూ, పట్టణంలో భూ కబ్జాలకు పాల్పడుతున్నారంటూ చైర్‌పర్సన్‌పై ఆరోపణలు చేయడంతో ఆమె కలత చెంది కన్నీరు పెట్టుకున్నారు. అయినా గొడవ ఆగలేదు. చైర్‌పర్సన్ అనుకూలంగా ఉన్న కౌన్సిలర్లు విజయలక్ష్మీకి అనుకూలంగా మాట్లాడుతూ పట్టణాభివృద్ధి జరుగుతుందని చెప్పబోయారు. బీఆర్ఎస్‌కు చెందిన చైర్‌పర్సన్ అనుకూల, వ్యతిరేక గ్రూపుకు చెందిన కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకోవడంతో సమావేశం రసాభాసగా మారింది. కమిషనర్, ఇతర కౌన్సిలర్లు ఇరు గ్రూపులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలించ లేదు. తీవ్రమైన ఆరోపణలు చేసుకుంటూ గొడవ పట్టారు. కొట్టుకునే వరకూ వెళ్లారు. కుర్చీలు విసుకున్నారు. దుషణలకు దిగారు. ఇదంతా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చర్చనీయాంశంగా మారింది. చైర్‌పర్సన్ స్పందిస్తూ తనపై ఆధారాలేకుండా అవినీతి ఆరోపణలు చేస్తే కేసులు పెడతాయని హెచ్చరించారు. అంతుకు కౌంటర్‌గా ఆమె వ్యతిరేక వర్గం కూడా కేసు పెట్టే వరకు వెళ్లింది. షేక్ సాబెర్ తనను అవమానపర్చి దురుసుగా ప్రవర్తించారంటూ చైర్‌పర్సన్ వ్యతిరేక గ్రూపుకు చెందిన కౌన్సిలర్ శ్రీకాంత్ పోలీసులకు పిర్యాదు చేశారు. దళితుడినైనందుకే తన పట్ల అమర్యాదగా వ్యవరించిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని.



సర్దిచెప్పలేకపోతున్న నాయకత్వం

మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిని పదవి నుంచి తప్పించాలని భావించిన బీఆర్ఎస్‌కు చెందిన కొందరు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. అప్పటి నుంచి రెండు గ్రూపులుగా చీలిపనిచేస్తున్నారు. ప్రతిపక్షం మౌనంగా ఉంటుంటే బీఆర్ఎస్‌కు చెందిన వాళ్లే ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారు. మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలను ఆమోదించకూడదని నిర్ణయం తీసుకున్నందున విజయలక్ష్మీ పదవిలోనే ఉండగల్గు తున్నారు. అయితే ఆమె వ్యతిరేక వర్గం మాత్రం ఎలాగైనా పదవి నుంచి తప్పించాలనే వ్యూహంతో పనిచేస్తుంది. ఇప్పటికే పలు మార్లు అవినీతి ఆరోపణలు చేసిన కౌన్సిలర్లు తాజాగా కౌన్సిల్ సమావేశాన్ని ఉపయోగించుకున్నారు. రెండు గ్రూపులకు చెందిన కౌన్సిలర్లు చింత ప్రభాకర్‌కు అనుకూలంగా ఉంటారు. వీరికి సర్దిచెప్పడంలో ప్రభాకర్ ఇబ్బందులు పడుతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఎవర్నీ కాదనలేని పరిస్థితిలో చింత ఉన్నారు. కనీసం మంత్రి హరీశ్‌రావు అయినా మందలించే పరిస్థితి లేకపోవడంతో గ్రూపుల గొడవ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కింది.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-చేర్యాల



రైతులకు నకిలీ విత్తనాలు, బీటీ త్రీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ కమిషనరేట్ ఏడిఏ కె. పద్మజ అన్నారు. మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణాలను మంగళవారం ఏ డి ఏ పద్మజ, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రమేష్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ నాసిరకం పురుగు మందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని విత్తన డీలర్లను హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి సంబంధిత డీలర్ లైసెన్సును రద్దు చేస్తామని తెలిపారు.ఈ తనిఖీలలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి.అఫ్రోజ్, టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, ఏడి సీడ్ సర్టిఫికేషన్ కమిషనరేట్ అధికారి వి. పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

తమ్మినేని వీరభద్రంకు కృతజ్ఞతలు

– తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (టీవిఆర్ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు అమ్ముల బాల్ నర్సయ్య

నవ తెలంగాణ కొండపాక



రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె చేసి, రెగ్యులరేషన్ ఇతర పెండింగ్ సమస్యలు సాధించుకున్న వీఆర్ఏలకు అండగా నిలబడిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు, సీఐటీయూ రాష్ట్ర నాయకత్వానికి టీవీఆర్ఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమ్ముల బాల్ నర్సయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం వెలికట్ట చౌరస్త వద్ద విలేకరులతో మాట్లాడుతూ వీఆర్ఏల పోరాటానికి మొదటి నుండి అండగా నిలబడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి మూడు దఫాలుగా బహిరంగ లేఖలు ముఖ్యమంత్రికి రాసినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి అధికారులు మంత్రుల దృష్టికి సమస్యను తీసుకుపోయి పరిష్కారం చేయడానికి తమ్మినేని వీరభద్రం చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. వీఆర్ఏల సమ్మె పోరాటం జరిగినన్ని రోజులు హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం, మాకినేని బసవపున్నయ్య భవనాలు తమ పోరాటానికి, సభలు సమావేశాలు పెట్టుకోవడానికి అవకాశం కల్పించి అండ దండలు కల్పించిన తమ్మినేని వీరభద్రం, సిఐటియు నాయకులకు వీఆర్ఏలు రుణపడి ఉన్నారన్నారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గానికి కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నూతన సెక్రటేరియట్‌లో మొదటి క్యాబినెట్ సమావేశంలో వీఆర్ఏల రెగ్యులరైజేషన్ ప్రకటించటం హర్షించదగినదన్నారు. వీఆర్ఏలకు క్యాబినెట్ నిర్ణయం ప్రకారం జీవోలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

సబ్ సెంటర్ల నిర్మాణాల వేగం పెంచాలి

- అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ
- సీఆర్‌పీపై శిక్షణ ఇవ్వాలి
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-సంగారెడ్డి

'సబ్ సెంటర్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేయాలి. సీఆర్‌పీపై శిక్షణ ఇవ్వాలి' అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్లు, వైద్యారోగ్య శాఖ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో మంత్రి జూమ్ మీటింగ్ నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే తొమ్మిది జిల్లాలలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించే హెల్త్ డే రోజున మిగతా 24 జిల్లాలలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6 . 84 లక్షల మంది గర్భిణులకు వీటిని అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కిట్ పథకాన్ని అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించగలిగామని, మాతాశిశు మరణాలను అరికట్టడంలో తెలంగాణ దేశంలోనే మూడవ స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. సబ్ సెంటర్ భవనాల నిర్మాణాల ప్రగతి గురించి మంత్రి జిల్లాలవారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత భవనాలు మంజూరు చేసినందున, వాటి నిర్మాణాలకు అవసరమైన స్థలాలను కేటాయించాలని కలెక్టర్లకు సూచించారు. టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే నిర్మాణాలు చేపట్టిన చోట త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. పల్లె దవాఖానాలు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. సీపీఆర్ శిక్షణ



కార్యక్రమంపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాకు 2630 న్యూట్రిషన్ కిట్స్ వచ్చాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మంత్రికి తెలిపారు. న్యూట్రిషన్ కిట్స్ పంపిణీకి ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు 19 బస్తీ దవఖానాలు మంజూరు కాగా 18 బస్తీ దవఖానాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాయని తెలిపారు. జిల్లాలో 173 పల్లె దవఖానాలు ఉన్నాయని, అందులో 136 దవఖానాలలో ఎంఎల్‌హెచ్‌పి(మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్)ల నియామకాలు పూర్తయ్యాయని తెలిపారు. 37 పల్లె దుకాణాలకు ఎంఎల్ హెచ్ పి ల నియామకాలు రేపు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఐదు పీహెచ్సీలకు కొత్త భవనాలు మంజూరయ్యాయని నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమంలో మే 22 నాటికి 11,27,952 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 97,407 మందికి రీడింగ్ గ్లాసులు, 48,097 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 547 గ్రామ పంచాయతీలలో, 190 వార్డులలో కంటి వెలుగు శిబిరాలు పూర్తయినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, ఆర్ ఎం ఓ సంగారెడ్డి,డాక్టర్ శశాంక్, పంచాయతీరాజ్ ఈ ఈ జగదీశ్వర్,ఆయా అధికారులు పాల్గొన్నారు.

దళితుల భూములను అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదు



నవ తెలంగాణ మిరుదొడ్డి

దళితుల భూములను అన్యాక్రాంతం చేస్తే సహించేది లేదని, నయా భూస్వాముల అగడాలను ఆరికట్టకపోతే ఉద్యమం తప్పదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. మంగళవారం చెప్యాలలో అన్యాక్రాంతం అవుతున్న దళితుల భూములను పరిశీలించారు. మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామంలోని సర్వే నెంబర్ 205 /3 లో దళిత కుటుంబాలకు ప్రభుత్వం అసైన్డ్ భూములను పంపిణీ చేయగా తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటు జీవిస్తున్న భూములు తాను కొన్నానని దళితులు వెసుకున్న వరి పంటను కొసుకొకుండా అడ్డుకుంటున్న కోమటి కూర అంతయ్య,కిషోర్ కుటుంబం దళితులను వెధిస్తున్నారన్నారు.పొలీస్ ల సూచన మేరకు పంట కొసుకున్న ధాన్యం అమ్ముకొకుండా కొనుగోలు కేంద్రం లో అడ్డుకుంటున్న కిషోర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల భూముల జోలికి వస్తే అదే భూమిలో పాతర పెట్టాల్సివస్తదని హెచ్చరించారు. దళితుల భూములను అన్యాక్రాంతం చేస్తు దళితులలొనె వివాదాలు సృష్టిస్తున్న కూర అంతయ్య ,కిషోర్, ల పై భూ కబ్జా,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత రైతు కుటుంబాలు ఉన్నాయి.

రోడ్డు ప్రమాదంలో తల్లీ కూతురు మృతి

భర్త పరిస్థితి విషమం

నవతెలంగాణ కౌడిపల్లి



కారు ట్రాక్టర్‌ను ఢీకొన్న ప్రమాదంలో తల్లీ కూతురు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అంతారం గేటు వద్ద జరిగింది. భర్త పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు, బంధువుల కథనం ప్రకారం... కంచన్‌పల్లి గ్రామానికి చెందిన దుంపల మల్లేశం(40) నర్సాపూర్ మండలం చిన్న చింతకుంటలోని బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. భార్య దుంపల స్వరూప(36), కూతురు శ్రీలేఖ (13), బంధువుల కూతురు లావణ్యతో కలిసి ఇంటికి వస్తున్న క్రమంలో అంతారం గేటు వద్ద ట్రాక్టర్‌ను వీరు ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో తల్లి స్వరూప, కూతురు శ్రీ లేఖ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి దుంపల మల్లేశం, బంధువుల కూతురు లావణ్య లకు పరిస్థితి విషమంగా ఉండడంతో 108 లో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. మృతురాలు స్వరూప కంచన్ పల్లిలో ఆశా వర్కర్‌గా పని చేస్తోంది. భర్త మల్లేశం మండలంలోని వెలమ కన్న లో సబ్‌స్టేషన్లో లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మృతదేహాలను పోలీసులు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శేరి తండాకు చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ సొంత పనులకు వాడుతున్నారని, గ్రామపంచాయతీ ట్రాక్టర్ మండలం సోమక్కపేట పంచాయతీ పరిధిలోని సామ్లా తాండకు డిన్నర్ వెళ్లి వస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని బంధువులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మృతుడి అన్న దుంపల పరమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామంలో విషాదఛాయలు



తల్లీ కూతురు ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలు స్వరూప ఆశా వర్కర్‌గా అందరితో కలిసి మెలిసి ఉంటూ కరోనా సమయంలో ప్రజల ఆరోగ్యం గురించి శ్రమిస్తూ పని చేసేదని, ఆమె మరణంతో వైద్యులు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కుటుంబంలో తల్లీ కూతురు మృతితో కుటుంబం రోడ్డున పడిందని బంధువుల రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి.

సునీతా రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి పరామర్శ

సోమవారం అర్ధరాత్రి కౌడిపల్లి మండలం కంచన్పల్లికి చెందిన దుంపల స్వరూప, కూతురు శ్రీలేఖలు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి మృతుల ఇంటికి వెళ్లి బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం తరపున సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.

బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

దుబ్బాకలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

నవ తెలంగాణ-దుబ్బాక



లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు, ఏఐడి డబ్ల్యుఏ,ఎస్ఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత మాట్లాడుతూ అంతర్జాతీయ అవార్డులు సాధించిన మహిళా రెజ్లర్ల మీద రెజ్లర ఫెడరేషన్ అధ్యక్షులు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, ఆయన మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భేటీ పడావో, భేటీ బచావో అనే నినాదంతో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత మహిళలపై దాడులు పెరిగాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు .అంతర్జాతీయ అవార్డులు పొందిన రెజ్లర్లకు న్యాయం చేయాలని నెల రోజులుగా ఆందోళన చేస్తున్న బ్రిజ్ భూషణ్ ను అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. రెజ్లర్లకే న్యాయం జరగనప్పుడు సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దీనిపై ప్రధాని నోరు విప్పి రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని,రేపిస్టులకు రక్షణ పెరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. రెజ్లర్లకు న్యాయం చేసే వరకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్,ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన,ఎస్ఎఫ్ఐ నాయకులు సాధిక్,సిఐటియు టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్,రాజు, స్వామి, మహిళలు మానస, బాల్ లక్ష్మి, భాగ్యలక్ష్మి, వాణి, వెంకట లక్ష్మీ, స్వరూప, వెంకటమ్మ గాయత్రి, రాజవ్వ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులపై కలెక్టర్ అసహనం

నవ తెలంగాణ కొండపాక



మన ఊరు మనబడి పథకం కింద కేటాయించిన పనులు నత్తనడకన సాగుతుండడంతో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో హుస్నాబాద్ నియోజకవర్గం, బెజ్జంకి మండలంలో మన ఊరు మన బడి పథకం కింద కేటాయుంచిన పాఠశాలల హెచ్ ఎం, ఎస్ఎంఎసి చైర్మన్లు, ఎంఈవో, ఎంపిడిఓ, ఎపిఓ, ఇంజినీరింగ్ విభాగం ఏఈ, డిఈ లు మరియు సర్పంచ్, కౌన్సిలర్లు, నిర్మాణ ఏజెన్సీలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మొత్తంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథక పనులు నత్తనడకన సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. బెజ్జంకి మండలంలో ఇంకా మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ పథకం లో ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, మేజర్ మైనర్ (కిటికీలు, డోర్లు, స్లాప్, ఫ్లోర్) రిపేర్లు తప్పని సరిగా వేగంగా పూర్తి చేసి కలరింగ్‌కు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్, ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ పూర్తి చేశాకే మిగతా ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు పూర్తి చేయాలన్నారు. ఎంపిడిఓ, ఎంపిఓ లు రోజు వారిగా పాఠశాలల్లో జరుగుతున్న ఈజీఎస్ పనులను పర్యవేక్షణ చేసి పూర్తి చేయించాలన్నారు. పాఠశాల పేరును స్టీల్స్ కలర్ మాదిరిగా ఉండె బోర్డు ను ఏర్పాటు చేయాలన్నారు. అందరు ఇంజనీరింగ్ అధికారులు, నిర్మాణ ఏజెన్సీలు పనులు పూర్తి అయిన తర్వాత పాఠశాల లోపల కాని బయట మైదానంలో కాని ఎలాంటి చెత్త, చెదారం, పాత సామాను, రాళ్ళు, రప్పలు లాంటివి ఎలాంటివి ఉండకూండ శుభ్రంగా ఉంచాలని సూచించారు. భవనం అన్ని సదుపాయాలు కల్పించి రంగులు వేస్తే సరిపోదు పాఠశాలల్లో సేవింగ్స్ ఉంటే మైదానంలో సుందరీకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి చంద్రమోహన్ రెడ్డి, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి

కలెక్టర్ ఆఫీస్ ఏవోకు వినతి పత్రం అందజేసిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవ తెలంగాణ-సంగారెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై తక్షణ చర్యలు తీసుకుని.. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేఊయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ఏవో మహిపాల్ రెడ్డికి పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా.. రైతుల వద్ద నుండి వడ్లను కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చాక పది నుండి 20 రోజుల వరకు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు ఆరబెడుతున్నారన్నారు. దీంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షానికి జిల్లావ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు పూర్తిగా తడిచాయన్నారు. తడిచిన వడ్లను పూర్తిగా ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు గోనెసంచులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలన్నారు. తేమశాతం పేరుతో, ఇంకో పక్క తరుగు పేరుతో రైతులను దగా చేస్తున్నారని విమర్శించారు. తూకంలో మోసం చేస్తున్నా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్స్ వారు శాటొపేరుతో రైతులకు కటింగ్స్ చేస్తున్నారన్నారు. ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల పై వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రతి గింజను కొనాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతులను సమీకరించి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి. యాదవరెడ్డి, నాయకులు పి.అశోక్, పి.కష్ణ, సాయిలు పాల్గొన్నారు.

మండుటెండలో సైతం క్రీడాసక్తి

నవ తెలంగాణ - సిద్దిపేట



మండే ఎండల్లో సైతం క్రీడాకారులు క్రీడల్లో పాల్గొంటూ తమ క్రీడా ఆసక్తిని చూపుతున్నారు. పట్టణంలోనే ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో సీఎం కప్పు 2023 క్రీడలు రెండో రోజు మంగళవారం కొనసాగాయి. కబడ్డీ, త్రో బాల్, ఖోఖో, వాలీబాల్, షటిల్ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. జిల్లాలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి పంపించనున్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి అనేక మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా స్థాయి సిఎం- కప్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్‌తో పాటు మరికొంతమంది పిడీలు , పీఈటీలు క్రీడాకారుల నైపుణ్యాన్ని పరిశీలించారు. వచ్చిన క్రీడాకారులందరికి భోజనాలు, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా క్రీడా శాఖ అధికారులు కల్పించారు. బుధవారం క్రీడల ముగింపు సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు హాజరుకానున్నట్లు సమాచారం. డి వై ఎస్ ఓ నాగేందర్ మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు సహకారంతో అన్ని రకాల క్రీడల కోర్టులను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు జిల్లాలో ఉన్నారని అన్నారు. వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ పోటీలలో వివిధ క్రీడా సంఘాల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు , పిడి, పిఈ టి లు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, శివకుమార్, ప్రవీణ్ కుమార్, కనకయ్య అశోక్, లక్ష్మణరావు, సజీవ్, రఫత్ ఉమార్, బిక్షపతి , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవ తెలంగాణ హావేలీ ఘనపూర్

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వాడి గ్రామ పంచాయతీ దూప్ సింగ్ తండాలో మూడు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులకు, కొత్తపల్లి గ్రామంలో రూ.5 ఐదు లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాజపేట గ్రామంలో బీరప్ప స్వామి జాతర ఉత్సవాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం కొత్తపల్లి గ్రామంలో రూ. 5 ఐదు లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అడిగిన వెంటనే నిర్మాణానికి నిధులు



మంజూరు చేసిన మంత్రి హరీష్ రావుకు తాండ వాసులు, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. బూరుగుపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి నర్సింలు ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతిచెందాడు. గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాప. శివరాములు ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. వీరికి బిఆర్ఎస్ సభ్యత్వాన్ని కలిగి ఉండడంతో పార్టీ ద్వారా రూ.2లక్షల చొప్పున ఇద్దరికీ రూ.4 లక్షల బీమా చెక్కులను ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి బూరుగుపల్లి గజిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని కొల్లూరి నర్సింలు భార్య కల్లూరి విజయకు, చాప శివ రాములు భార్య సాప. యశోదకు అందజేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, హవేళిఘనాపూర్ మండలం ఎంపీపీ శేరి. నారాయణ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు సరిత సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జంగంపేటకు నిధుల కేటాయించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని జంగంపేట అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే జీఎంఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



జీహెచ్ఎంసీ పరిధిలోని భారతినగర్, పటాన్ చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌ను కోరారు. డివిజన్లో వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలంటూ కోరుతూ మంగళవారం లోకేష్ కుమార్‌కు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్పొరేటర్ల బృందం వినతిపత్రం అందించారు. హైదరాబాదులోని బల్దియా ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్లు మెట్టుకుమార్ యాదవ్, పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డిలతో కలిసి కమిషనర్ లోకేష్ కుమార్‌తో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశం అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మూడు డివిజన్ల పరిధిలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాల్సి వస్తుందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు అనుగుణంగా సత్వరమే నిధులు కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.



ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ ఎంపీ బి.బి పాటిల్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో న్యాల్కల్ మండల జడ్పీటీసీ స్వప్న భాస్కర్ ఎంపీని కలిశారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వార్షికోత్సవ వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, అభిమానుల మధ్య జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. కాగా ఫోన్ల ద్వారా, సోషల్ మీడియాలో, గ్రూపుల్లో వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ఎంపీ కృతజ్ఞతలు తెలియజేశారు.



మల్లన్నకు నీలం మధు, మెట్టుకుమార్ పూజలు

నవతెలంగాణ-జిన్నారం

అందూరు గ్రామంలో కొనసాగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మల్లికార్జున స్వామిని దర్శించుకొని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, నారబోయిన శ్రీనివాస్ బృందం, అందూరు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



పైసా ఖర్చులేకుండా పేదల కండ్లల్లో వెలుగు

నవతెలంగాణ-జోగిపేట

పైసా ఖర్చు లేకుండా పేదల కండ్లల్లో వెలుగు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ చేసిన ఆలోచనే 'కంటి వెలుగు' కార్యక్రమం అని జోగిపేట మాజీ మార్కెట్ చైర్మెన్ డి.బి.నాగభూషణం అన్నారు. ఆందోల్ జోగిపేట పరిధిలో కొనసాగుతున్న ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ శిబిరాల్లో కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి.. ఉచితంగా మందులు, కంటి అద్దాలు అప్పటికప్పుడే ఇస్తున్నారన్నారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్నవారికి ప్రభుత్వం తరపు నుండి ఉచితంగా శస్త్ర చికిత్స చేయించుకునే ఏర్పాటు చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గంలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రబియా సుల్తానా, వైద్య సిబ్బంది రత్న కుమారి, మహేందర్, ప్రభాకర్, శాంతకుమారి, సంతోషం, అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి వీఆర్‌ఏ బి.శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు నారాయణ, పుష్పమ్మ పాల్గొన్నారు.



తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

రోడెక్కిన రైతులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

అకాల వర్షం తో తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని భానూర్ ఎంపీటీసీ యాదగిరి, రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి పటాన్‌చెరు మండలం భానూర్‌లో అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని పట్టుకుని రైతులు మంగళశారం రోడెక్కి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ యాదగిరి, రైతులు మాట్లాడుతూ.. అకాల వర్షంతో వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులు క్రితమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పటికీ.. అధికారులు తొందరగా కొనుగోలు చేయలేదన్నారు. దీంతో అకాల వర్షానికి ధాన్యం మొత్తం తడిసిందని వాపోయారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే తడిసిన ధాన్యాన్ని కూడా ఎండిన వరి ధాన్యం రేటుకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



నల్ల బ్యాడ్జీలు ధరించి వీఓఏల సమ్మె

నవతెలంగాణ-జోగిపేట

సమస్యల పరిష్కారం కోరుతూ వీవోఏలు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారానికి 37వ రోజుకు చేరింది. కాగా అందోలు మండలంలో మంగళవారం నల్ల బ్యాడ్జిలతో వీవోఏలు నిరసన తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన ఘటనకు సంబంధించి నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టినట్టు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఓ ఏల జిల్లా నాయకులు మల్లన్న, లక్ష్మారెడ్డి, వీఓఏలు విజయ, రేణుక,సుప్రియ, చంద్రిక, అనిత, వీరమని, అశోక్, స్వప్న, ఎం. అశోక్, లాయక్ అలి, భాగయ్య, లక్ష్మి, సువర్ణ సునీత, లక్ష్మణ్ మానస, అర్పియ తదితరులు పాల్గొన్నారు.

చివరి దశలో మన ఊరు-మన బడి పనులు

- పనుల పురోగతిపై ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష
- విద్యా సంవత్సరం ప్రారంభంలోపు పనులు పూర్తి
- 55 పాఠశాలలు మొదటి దశలో ఎంపిక..
- చివరి దశలో మరో 35 పాఠశాలలు
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరి మనబడి కార్యక్రమం ద్వారా పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మన ఊరు-మన బడి ద్వారా చేపట్టిన పనుల పురోగతిపై మంగళవారం ఉదయం పటాన్‌చెరు మండల పరిషత్ సమావేశం మందిరంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజక వర్గంలో మొదటి విడతలో ఎంపికైన 55 పాఠశాలల్లో చేపట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఇప్పటికే 20 పాఠశాలలో పనులు పూర్తికాగా, మరో 35 పాఠశాలల్లో చివరి దశలో ఉన్నాయన్నారు. గుమ్మడిదల మండల పరిధిలో 8 పాఠశాలలు, జిన్నారం మండల పరిధిలో 15, అమీన్పూర్ మండల పరిధిలో 8, పటాన్‌చెరు మండల పరిధిలో 14, రామచంద్రపురం మండల పరిధిలో 10 పాఠశాలలను ఎంపిక చేసినట్టు తెలిపారు. వచ్చేనెల 12వ తేదీలోపు పనులు పూర్తిచేసి, ఆయా పాఠశాలలకు అప్పగించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిధుల కొరత ఉంటే వెంటనే సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం 100శాతం విజయం సాధించాలంటే సంపూర్ణంగా సహకరించాలని కోరారు. అమీన్పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనులు మందకోడిగా సాగడంపై సంభందిత కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి చేయకపోతే బ్లాక్ లిస్టులో పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులు కల్పించి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జెడ్పీటీసీలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, ఎంపీపీ దేవానందం, కార్పొరేటర్లు, మెట్టు కుమార్ యాదవ్ పుష్ప నగేష్, మున్సిపల్ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, నరసింహా గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు బాబు తండ్రి మ్యతారి కిష్టయ్య హఠాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం ఉదయం సిర్గాపూర్ గ్రామానికి వెళ్లి కిష్టయ్య పార్థివదేహానికి నివాళ్లర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సంజీవ్ పాటిల్, గ్రామాధ్యక్షుడు యాదవరావు పాటిల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాటిల్ తదితులున్నారు.

సీపీఐ మహాగర్జన వాల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-జహీరాబాద్



కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ జూన్ 4న కొత్తగూడెంలో నిర్వహించ తలపెట్టిన 'సీపీఐ మహాగర్జన' బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలొద్దిన్ మా ట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ.. వారి కనుసన్నల్లో దేశాన్ని నడుతుపున్నదని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రైవేటు పరం చేసి దేశంలోని కార్మికులను రోడ్డు పాలు చేసిందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు ప్రజాపోరు జీపు జాతలను నిర్వహిస్తూ.. ముగింపు మహా గర్జన బహిరంగా సభను కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో లక్షమందితో నిర్వహిస్తున్నామన్నారు. కాబట్టి కార్మిక, కర్షక, రైతు సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సిములు, రాజు, శంకర్, సుధాకర్, మొగులయ్య, జంగిర్, విశ్వనాత్, తజోద్దీన్, ఇర్ఫన్, మొయిద్దీన్, తజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఓ చట్టం.. పెద్దలకు మరో చట్టమా?

- అనుమతుల్లేకున్నా నిర్మాణాలు చేపడుతున్న పారిశ్రామిక వేత్తలు?
- రాజకీయ పలుకుపడుతోనే అక్రమ నిర్మాణాలు : స్థానికుల ఆరోపణ

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని వీరన్నగూడెం పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా గ్రాన్యూల్స్ పరిశ్రమ యాజమాన్యం నిర్మాణాలు చేపట్టగా.. పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ వారు పనులు నిలిపివేయకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతుల్లేని నిర్మాణాలంటూ పేదల ఇండ్లను కూల్చివేసే అధికారులకు పెద్దలు చేపడుతున్న అక్రమ నిర్మాణాలు కనబడటం లేదా.. పేదలకు ఓ చట్టం.. పెద్దలకు మరో చట్టమా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు పొన్నబొయిన రాజు మాట్లాడుతూ.. సర్వేనెంబర్ 648, 649లలో పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని.. పరిశ్రమ యాజమాన్యానికి పనులను ఆపాలంటూ నోటీసులు జారీ చేశారన్నారు. అయినప్పటికీ ఆ నోటీసులను బేఖాతర్ చేస్తూ నిర్మాణ పనులను యథావిధిగా కొనసాగిస్తున్నారన్నారు. నిరుపేదలు ఏమైనా నిర్మాణాలు చేపడితే అధికార యంత్రాంగం అత్యుత్సాహంగా నిర్మాణాలను నిలిపివేస్తారని.. అలాంటిది నోటిసులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. చట్టాలు ఎవరికి చుట్టం కాదని.. సామాన్యులకు పారిశ్రామికవేత్తలకు అందరికీ సమానంగా చట్టాలు అమలు చేయాలన్నారు. మూడోసారి జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు పరిశ్రమ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి వెంటనే అనుమతుల్లేని నిర్మాణాలను కూల్చివేయాలని గ్రామస్తులతో కలిసి రాజు కోరారు.

తగు చర్యలు చేపడుతాం..

పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని మా దృష్టికి రావడంతో వెంటనే నోటీసులు జారీ చేయాలంటూ ఆదేశాలు ఇచ్చాం. అయినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం నోటీసులను బేఖాతర్ చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నట్టు పంచాయతీ కార్యదర్శి మా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి.. వారి ఆదేశానుసారం తగు చర్యలు తీసుకుంటాం.

-దయాకర్ రావు, ఎంపీఓ

పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశాం..



పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న పరిశ్రమ యాజమాన్యానికి.. అనుమతులు లేని నిర్మాణ పనులను నిలిపివేయాలంటూ నోటీసులు జారీ చేశాం. నిర్మిస్తున్న నిర్మాణాలకు పంచాయతీ నుంచి అనుమతులు కావాలని సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించాం. లేని పక్షాన జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం అనుమతులు లేని నిర్మాణాలను తొలగిస్తాం.

- ప్రత్యూష, పంచాయతీ కార్యదర్శి

నిషేధిత వస్తువులు తరలిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో నిషేధించిన వస్తువులను ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ వి.రఘు హెచ్చరించారు. తెలంగాణలో నిషేధించిన అక్రమ మద్యం, మాదకద్రవ్యాలను కర్నాటక, మహారాష్ట్రల నుంచి ఇక్కడికి రైళ్లలో తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్పీ ఆదేశాలతో జహీరా బాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో మంగళవారం ఎక్సైజ్, పోలీస్ ప్రత్యేక బలగాలతో తనిఖీలు చేపట్టినట్టు డీఎస్పీ తెలిపారు. మనమాడ ఎక్స్‌ప్రెస్, నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌లను తనిఖీ చేసి.. మహారాష్ట్రలో తయారు చేసిన నాలుగు మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారన్నారు. గోవా నుంచి వచ్చే ట్రైన్‌లో అక్రమ మద్యాన్ని తరలిస్తున్నట్టు పోలీస్ అధికారులకు సమాచారం ఉందన్నారు. మాదక ద్రవ్యాలతోపాటు నిషేధిత వస్తువులన్నింటిని అక్రమార్కులు ట్రైన్‌ల ద్వారా సరఫరా చేస్తున్నట్టు తేలడంతోనే ఈ తనిఖీలు చేసినట్టు డీఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో జహీరాబాద్ సిఐ తోట భూపతి, రూరల్ సిఐ వెంకటేష్‌లతోపాటు జహీరాబాద్ చిరాకుపల్లి, కోహీర్, జరా సంఘం, రాయ్కోడ్, హద్నూర్ ఎస్సైలు ప్రత్యేక సిబ్బంది పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి కల్యాణోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలో మంగళవారం జరిగిన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డి, మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డి.చంద్రగౌడ్‌లు హాజరై స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవం సందర్భంగా అగ్నిగుండాలు, యాదవుల ఒగ్గు కథలతో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది. అనంతరం ప్రధాన రహదారి చౌరస్తాపై ఎమ్మెల్యే ఆర్థిక సాయంతో ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఐమాక్స్ లైట్లు, స్వాగత తోరణం కమాన్‌ను బీఆర్ఎస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ శంకర్, పాలకవర్గం సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు హనుమంత్‌రెడ్డి, ఆంజనేయులు నాయక్, చిమ్ముల నరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, శివంపేట్ రమణ గౌడ్, నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, మన్సూర్, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జహీరాబాద్



పట్టణంలోనే ఫ్రెండ్స్ కళ్యాణ మండపంలో జహీరాబాద్ పట్టణం, మండలాలకు చెందిన 261 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల 61 లక్షల 30 వేల 276 విలువ గల కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాణిక్ రావు మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతినెల కోట్ల రూపాయల షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాని కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్న ప్రతీ ఒక్కరు సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్పా, ఇప్పెపల్లి పిఎసిఎస్ చైర్మన్ దాసరి మచ్చుందర్, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ బంటు రామకృష్ణ, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహివుద్దిన్, కేతకీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, రైతు సమన్వయ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ జెడ్పీటీసీ మణెమ్మ, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు మాంకల్ సుభాష్, మురళి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపల్ సమావేశం రసాభాస

- చైర్ పర్సన్ లక్ష్యంగా అసమ్మతిని కౌన్సిలర్ల ఆరోపణలు
- కంట తడపెట్టిన మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-సంగారెడ్డి

మంగళవారం జరిగిన సంగారెడ్డి మున్సిపల్ సమావేశం రసాభాసగా ముగిసింది. గత కొంతకాలంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అసమ్మతి వ్యక్తం చేస్తున్న అదే పార్టీకి చెందిన బీఆర్ఎస కౌన్సిలర్లు సమావేశం ప్రారంభానికి ముందే మున్సిపల్ కార్యాలయం ఎదుట 'అవినీతికి పాల్పడుతున్న చైర్‌పర్సన్, గద్దె దిగాలి' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. సమావేశం ప్రారంభం కాగానే, చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మికి వ్యతిరేకంగా కౌన్సిలర్లు విజయలక్ష్మి, కొత్తపల్లి నాని, సమీ, జీ.వి వీణ, విష్ణువర్ధన్, అశ్విన్ నినాదాలు చేస్తూ సమావేశాన్ని అడ్డుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అనుకూల, అసమ్మతి కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం జరిగింది. కాగా తనపై ఆరోపణలు చేసే ముందు వాటి ఆధారాలను చూపాలంటూ చైర్పర్సన్ బొంగుల విజయలక్ష్మి కన్నీరు పెట్టుకున్నారు. ఆరోపణలు చేస్తే కేసులు పెట్టడానికైనా వెనుకాడేది లేదన్నారు.

ఎస్సీ వార్డులు అభివృద్ధికి నోచుకోవా?

ఎస్సీ వార్డులను అభివృద్ధి చెందకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని మున్సిపల్ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్(నాని) , 8వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మెన్, కమిషనర్ తీరుపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు మండిపడ్డారు. కొన్ని వర్గాలకు చెందిన వార్డులకు పెద్దపీట వేస్తున్నారని, అభివృద్ధికి నోచుకొని ఎస్సీ వార్డులను చిన్నచూపు చూస్తున్నారన్నారు. అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాలని కోరారు.

వీవోఏల సమ్మెపై నిర్బంధాన్ని ఆపాలి

- సీఐటీయూ నాయకులు, వీవోలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు బి.మల్లేశం, జి.సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి

వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఐకెపి వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని.. అప్పటివరకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన వారిని సీసీలుగా గుర్తించాలని కోరారు. సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వీవోఏల ఉద్యోగ భద్రత ముప్పు కలిగించే 58 జీవో సవరణతోపాటు ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 37 రోజులుగా 90శాతం పైగా మహిళలు ఉన్న వీవోఏలు మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా సమ్మె చేస్తుంటే.. ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సరికాదన్నారు. అంతేకాకుండా శాంతియుతంగా చేస్తున్న పోరాటంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అరెస్టులు, లాఠీచార్జీలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమ్మె పట్ల ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ శాంతియుతంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తున్న మహిళా వీవోఏలపై పిడి గుద్దులు, అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. సమస్యలు పరిష్కరించాలని అడిగిన వారిపై కేసును బనయించడం సరికాదని.. వెంటనే కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉద్యమాల ద్వారా తెలంగాణ సాధించామని చెప్పుకునే కేసీఆర్.. ఉద్యమాలను సహించలేని పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తామని చెబుతూనే న్యాయమైన సమస్యలు అడిగితే నిరంకుశంగా వ్యవరించడం సరికాదన్నారు. ఇప్పటకైనా ప్రభుత్వం వీఓఎల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లేనియెడల సీఐటీయూ ప్రత్యక్షంగా రంగంలో కి దిగి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పోగొట్టుకున్న మొబైల్స్ స్వాధీనం..

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని నాగిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బానూరి మల్లేశం గౌడ్ మరియు నర్సాపూర్ మండలం నత్నాయపల్లికి చెందిన వంకి శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం మండల శివారులో తమ మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా, సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ఫోన్ ను గుర్తించి.. ట్రేస్ చేసి వారికి ఎస్సై విజయ్ కృష్ణ చేతుల మీదుగా మంగళవారం అప్పగించారు. కాగా వారు పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధి హామీ బకాయిలు వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బకాయిలను వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిది లోగల కులబ్‌గూర్, సదాశివనగర్ గ్రామాల ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల సమస్యలను అడగ్గా.. కూలీలు ఆవేదనతో 'మూడు నెలలుగా ఉపాధి డబ్బులు రాకపోవడంతో పచ్చడి మెతుకులు తింటూ ఎర్రటి ఎండలో పనిచేస్తున్నాం' అని వాపోయారు. ప్రభుత్వానికి, ప్రభుత్వాధికారులకు తమపై కనికరం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. ఉపాధి హామీ ప్రారంభంలో అధికారులందరూ కూలీలకు సరైన సమయంలో డబ్బులు చెల్లించే దాంట్లో చొరవ చూపేవారని.. ప్రస్తుతం అధికారులు ప్రభుత్వ మెప్పు కొరకు ప్రజా సమస్యల్ని పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలు గడుస్తున్న కూలీలకు డబ్బులు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ప్రభుత్వాలు అధికారులు నోరు తెరిస్తే ఉపాధి హామీ ఉపాధి హామీ అని గొప్పలు చెప్పడమే తప్ప ఉపాది కూలీలను పట్టించుకుంటున్న పరిస్థితి లేదన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయన్నారు. ఎండాకాలంలో కనీసం మంచినీటి సదుపాయం లేవన్నారు. వెంటనే ఉపాధి డబ్బులు చెల్లించని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల కూలీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్

బుధవారం 24 మే 2023



సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందచేత



నవతెలంగాణ-మెదక్ రూరల్

బీఆర్ఎస్ క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మంగళవారం రూ.5.50 లక్షలు విలువ చేసే చెక్కులను లబ్దిదారులకు అందించారు. మొత్తం మూడు ఎల్‌ఓసిలను హైదరాబాద్ పంజాగుట్టలోని ఎన్ ఐ ఎం ఎస్ నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదన్నారు. ఆపత్కాలంలో పేదలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుందన్నారు. ఎల్‌వోసీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి జయరాజ్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు చేర్చాలి



జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి

నవతెలంగాణ-కొల్చారం : ఐకేపీ, సహకార సంఘాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా వివిధ రైస్ మిల్లులకు తరలించాలని మెదక్ జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని పోతంశెట్?పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసే సమయంలో చెత్త, పొల్లు లేకుండా చూడాలన్నారు. అలాగే తేమ శాతం 17 కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. మండలంలో ఇప్పటి వరకు ఎంత మేరకు ధాన్యం కొనుగోలు జరిగింది, ప్రస్తుతం ఇంకా ఎంత రెడీగా ఉందంటూ ఏఈవో ప్రతిభను అడిగి తెలుసుకున్నారు. అలాగే కొనుగోలుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి ప్రతిభ, ఐకేపీ సెంటర్ ఇంఛార్జి యాదగిరి తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

వ్యవసాయాధికారి యాదగిరి



నవతెలంగాణ-నార్సింగి : నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి మెంగి యాదగిరి సూచించారు. నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి రైతులకు నకిలీ విత్తనాల పట్ల పలు సూచనలు చేశారు. నకిలీ విత్తనాలు మిర్చి, ప్రత్తిలో ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. అసలైన విత్తనాల ధరలు ఎక్కువగా ఉండడం కూడా నకిలీకి ఒక కారణమన్నారు. పత్తి విత్తనాలు కొనేటప్పుడు హెచ్.టి. కాటన్ విత్తనాలు కొనొద్దని, హెచ్.టి విత్తనాలు వాడితే గ్లైఫాస్పేట్ గ్రాస్ మందు కొట్టాల్సి వస్తుందన్నారు. దీనిని వాడడం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. బీ.టీ ప్రత్తి విత్తనాలను తీసుకోవాలనీ బీ.టీ విత్తనాల ధరలు తక్కువ కాబట్టి దీంట్లో నకిలీ విత్తనాలు తక్కువన్నారు. ఏ పంట వేసినా గానీ విత్తనాలు వేసేటప్పటి నుంచి పంట చేతికి అందే వరకు విత్తన సంచినీ, విత్తనాలు కొన్న రసీదును జాగ్రత్తగా భద్రపర్చుకోవాలన్నారు. ఒకవేళ పంటలో నష్టం జరిగితే వీటివల్ల విత్తనాల డీలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన విత్తన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. ముఖ్యంగా లైసెన్స్ లేకుండా ఇండ్ల వద్దకు వచ్చి తక్కువ ధరకు ఎక్కువ దిగుబడి ఆశ చూపే వారి వద్ద విత్తనాలను కొని రైతులు మోసపోవద్దని యాదగిరి చెప్పారు. ఇలా విత్తనాలు అమ్మే వారిపై వ్యవసాయ శాఖ అధికారికి ఫిర్యాదు చేయాలని, ఎలాంటి వారిపై వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ సంయుక్తంగా చర్యలు తీసుకుంటాయన్నారు. రైతులకు ఎలాంటి వ్యవసాయ సమాచారం, సలహాలు, సూచనలు కావాలన్నా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలోగాని, రైతు వేదిక కార్యాలయంలోగాని, ఫోన్ నెంబర్ 091788878445 లో సంప్రదించి రైతులు సలహాలు సూచనలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి సూచించారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే పాడి గేదె మృతి

అంసానిపల్లి శివారులో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



నవతెలంగాణ- కొల్చారం

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిందని అంసానిపల్లి గ్రామస్తులు ఆరోపించారు. మంగళవారం కొల్చారం మండలం అంసానిపల్లి గ్రామ శివారులో గ్రామానికి చెందిన పశువుల కాపరులు గొల్ల అశోక్ తోపాటు మరికొంత మంది సుమారు 50 పాడి గేదెలను యధావిధిగా గ్రామ శివారులోని గిరిజన తండావైపు పచ్చిక మేసేందుకు తీసుకుపోయారు. అక్కడ పశువులు పచ్చిక మేస్తున్న క్రమంలో గొల్ల అశోక్‌కు చెందిన పాడిగేదె విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న అంసానిపల్లి సొసైటీ చైర్మన్ మన్నే రాములు స్థానిక రైతులతో కలిసి అక్కడికి చేరుకుని చూడగా ప్రమాదకరంగా నేలపై విద్యుత్ తీగలు పడి ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై వెంటనే విద్యుత్ శాఖ ఏఈ హమ్మద్ అలీకి ఫోన్ ద్వారా సమాచారం అందించగా విధి నిర్వహణలో భాగంగా ఎనగండ్ల గ్రామంలో విద్యుత్ బకా యిలు వసూలు చేసేందుకు వెళ్లానని తెలపడం జరిగిందన్నారు. బాధిత రైతుకు విద్యుత్ శాఖ తరపున నష్ట పరిహారం అందించేందుకు భరోసా కల్పించారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి పంచనామా నిర్వహించారు. పాడిగేదె విలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని అంచనా వేశారు. పంచనామా రిపోర్టును ఉన్నతాధికారు లకు అందజేసి బాధిత రైతుకు న్యాయం చేసేలా కృషి చేస్తానన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కత్తి కార్తిక గౌడ్



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, సోనియాగాంధీ వల్లే రాష్ట్రం వచ్చిందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ పేర్కొన్నారు. చేగుంట మండలం కర్నాల్ పల్లి మల్లన్న గుడి వద్ద మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయాన్ని దర్శించుకున్నారు. రుక్మాపూర్ గ్రామంలో వరి ధాన్యం కేంద్రాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. అకాల వర్షాలతో రైతులు కొట్టుమిట్టాడిన ముఖ్యమంత్రి స్పందించడం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తామని, కౌలు రైతులను ఆదుకుంటామని, ఈ సందర్భంగా రైతులకు వివరించారు. తడిసిన ధాన్యాన్ని రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లాలా గణేష్, సిద్దిరాంరెడ్డి, చింతాకుల లింగం, శేఖర్ గౌడ్ , రాజు, కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గాండ్ల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఆర్థిక ముఖచిత్రం

నవతెలంగాణ-మెదక్ రూరల్

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు సామాజిక ఆర్థిక ముఖ చిత్రం పుస్తకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ఛాంబర్‌లో ప్రణాళిక శాఖ ముద్రించిన తెలంగాణా సామాజిక ఆర్థిక ముఖ చిత్రం-2023 పుస్తకాన్ని అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఖాసీంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పుస్తకం ద్వారా రాష్ట్ర సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలపడమే గాక ప్రభుత్వ విధానాలు, పథకాలు, వివిధ కార్యక్రమాల సమాచారాన్ని, వాటి పనితీరును తెలుసుకోవచ్చన్నారు. అంతే గాక వివిధ విభాగాలలో రాష్ట్రం సాధించిన ప్రగతి, జవాబుదారీతనం, పారదర్శకతో బంగారు తెలంగాణ సాధన దిశగా భవిష్యత్ మార్గాలపై సమగ్ర అధ్యయనం చేయడానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఇంతటి చక్కటి సమాచారంతో రూపొందించిన పుస్తకం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకే గాక సామాజికవేత్తలు , మేధావులకు ఎంతో ఉపయాగకరంగా ఉంటుందన్నారు. 311 పేజీలు గల ఈ పుస్తకం ధర 150 రూపాయలని, కాగా జిల్లాలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 17 మంది ఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా అందజేశామని కలెక్టర్ తెలిపారు. ఈ పుస్తకం కావలసిన వారు కలెక్టరేట్ లోని ముఖ్యప్రణాళికాధికారి కార్యాలయంలో కార్యాలయ పనివేళల్లో రూ.150లు చెల్లించి పొందవచ్చని కలెక్టర్ సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి విజయ శేఖర్ రెడ్డి, ఉప గణాంకాధికారి సురేష్, సహాయ గణాంకాధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్



బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంతో కంటి సమస్యలు దూరం కానున్నాయని. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని తుజాల్పూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తుజాల్పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామానికి అధిక సంఖ్యలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వాల్యతాండకు వారం రోజుల్లో బీటీ రోడ్డు పనుల ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భాబ్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ శ్రీరాములు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు యాదయ్య, వైద్యులు. గ్రామస్తులు. తదితరులు ఉన్నారు.

కొత్తపేటలో కంటివెలుగు శిబిరం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైస్ ఎంపీపీ రేవ రమాకాంత్ రెడ్డి అన్నారు. కొత్తపేటలో సర్పంచ్ రేవ సాన్వితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఏ ఒక్కరూ కూడ కంటి సమస్యలతో బాధపడకూడదన్న సదుద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహింపజేస్తోందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడ కంటి పరీక్షలను తప్పకుండ చేయించుకోవాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. గ్రామానికే వైద్య బృందం వచ్చి మన గ్రామంలోనే ఉచితంగా కంటి పరీక్షలు చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులందరు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట సర్పంచ్ సాన్వి రమాకాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొల్లు లచ్చయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు సార శేఖర్ గౌడ్, సోమన్నగారి పాండరి గౌడ్, సత్య గౌడ్,ముల్క రాజు, డాక్టర్ ప్రియాంక, ఆప్తాలాజీ మాధవరాజు, సూపర్ వైసర్ జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ రాణి, ఆశవర్కర్లు మంజుల,నాగమణి, నిర్మల, వెంకటలక్ష్మి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలించేందుకు లారీల కోసం ప్రత్యేక చర్యలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని లారీలలో తరలించడం కోసం ఎంపీపీ జంగం శ్రీనివాస్, తహసీల్దార్ చరణ్ సింగ్, పేట ఎస్సై బాలరాజులు మంగళవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. 161 జాతీయ రహదారిపై తహసీల్దార్, ఎస్సై, ఎంపీపీలు ఖాళీగా ఉన్న లారీల కోసం ఎదురు చూస్తూ ఖాళీగా ఉన్న లారీలలో ధాన్యం తరలించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్ పేట ఆర్ఐలు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ జయరాజ్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఐకెపి ఎపిఎం లక్ష్మీ నరసమ్మతో కలిసి పరిశీలించారు. అనంతరం రికార్డుల పరిశీలించి రైతులతో మాట్లాడారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. చందాయిపేట గ్రామంలోని రైస్ మిల్ అందుబాటులో ఉండడం, గ్రామ రైతులు ముందస్తు వర్ష సూచన ప్రభావంతో లారీలే కాక గ్రామంలో ఉన్న ట్రాక్టర్లను కూడా సద్వినియోగం చేసుకోవాలని, అలాగే అధికారులు ప్రజాప్రతినిధులు రైతులకు అందుబాటులో ఉండి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, సెక్రటరీ కృష్ణ, వార్డు మెంబర్ శోభన్, సీసీ అంజయ్య, వివో లీడర్ సంతోష, గ్రామ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు రావాలని ఎంపీపీకి ఆహ్వానం



నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం బి. కొండాపూర్ గ్రామంలో మే నెల 29వ తేదీన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌కు గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించబడిన ఆలయంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఎంపీపీని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నవీన్, పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కౌడిపల్లి



జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సర్వీసుల క్రమబద్ధీకరణకు ముఖ్యమంత్రి కేసీఆర్ అంగీకరించడంతో కౌడిపల్లి మండలం పంచాయతీ కార్యదర్శులు కేసీఆర్ చిత్రపటానికి పాదాభిషేకం చేశారు. కార్యదర్శుల పనితీరు ప్రకారం క్రమబద్ధీకరణ జరుగుతుందన్నారు. కార్యదర్శులు 32 రోజులపాటు చేసిన సమ్మె ఫలితంగా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి క్రమబద్ధీకరణకు కార్యాచరణ చేయడంతో కార్యదర్శులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం కౌడిపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డితోపాటు పలు గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

నవతెలంగాణ-రేగోడు : జేపీఎస్‌లను క్రమబద్ధీకరించుటకు సీఎం కేసీఆర్ ఆదేశించిన శుభ సందర్భంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల సిబ్బంది మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ జీపిఎస్‌లను గుర్తించి వారిని క్రమబద్ధీకరించుటకు సానుకూలంగా స్పందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సోనేశ్వర్ కోషాదికారి సురేందర్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

అందని పట్టా పాస్ బుక్కులు

నవతెలంగాణ-రేగోడు : భూమి రిజిస్ట్రేషన్ అయిన తర్వాత 45 రోజులకు రావాల్సిన భూమి పట్టా పాస్ బుక్కులు రెండు నెలలు గడుస్తున్నా పాస్ బుక్కులు అందకపోవడంతో ప్రతిరోజు పోస్ట్ ఆఫీస్ చుట్టు తిరగాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. పాసుబుక్కులు రాక రైతుబంధుకు దరఖాస్తు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల నుంచి ప్రతిరోజు పోస్ట్ ఆఫీస్‌కు వెళ్లి పాసుబుక్ వచ్చిందా అని అడిగి ఇబ్బంది పడుతున్నామరు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి భూమి రిజిస్ట్రేషన్ అయినప్పటికీ ఇంకా పాసుబుక్కులు రాని రైతులకు వెంటనే పట్టా పాస్ బుక్కులు అందించాలని రైతులు కోరుతున్నారు.

దేశానికి దిక్సూచిగా కంటి వెలుగు



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికి దిక్సూచిగా ఉందని మసకబారిన కళ్ళలో వెలుగులు నిబ్బెందుకు కంటి వెలుగు పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు మంగళవారం మండల పరిధిలోని బండ పోసానిపల్లి గ్రామంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్, డాక్టర్ మౌనిక స్థానిక సర్పంచి నరేందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ అనంతరెడ్డిలతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కంటి వెలుగు శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన మస్కబారిన కండ్లలో కంటి వెలుగు శిబిరం ద్వారా వెలుగులు నింపుతుందని అన్నారు దూరపు చూపు దగ్గర చూపు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తుందన్నారు.

సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ

సబ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం 18



లక్షల రూపాయలు మంజూరు చేయగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ అనంత రెడ్డి స్థానిక సర్పంచ్ నరేందర్ రెడ్డిలతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. వారం రోజుల్లో వర్షాలు మొదలవుతాయి కాబట్టి పనులు త్వరత గతిన పూర్తి చేసి భవన నిర్మాణాన్ని నాణ్యతగా కట్టించి అందజేయాలని సూచించారు

గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

బండపోసంపల్లి గ్రామంలో



గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి వచ్చేది వర్షాకాలమని రోడ్లు మోరీలు జామ్ కాకుండా ఉండేందుకు ప్రతిరోజు వీధులను డ్రైనేజీలను శుభ్రపరిచే విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ చీపురు చేత పట్టి రోడ్లు ఉడ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నరేందర్ రెడ్డి, రామాయపల్లి సర్పంచి నారాయణ, పిఏసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి, పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల ఆకస్మిక తనిఖీ

ఏడిఏ పద్మ, ఎస్సై మధుసూదన్ గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను మంగళవారం ఏడిఏ కౌడిపల్లి పద్మ వెల్దుర్తి ఎస్సై మధుసూదన్ గౌడ్‌లతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపుల్లో ఉన్న విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, ఆధార పత్రాలు స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్‌ను పరిశీలించారు. రానున్న వర్షాకాలానికి రైతులకు నాసిరకం విత్తనాలు కల్తీ విత్తనాలు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ పెట్టి కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు నకిలీ విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలను అమ్మకూడదని దుకాణ యజమానులకు సూచించారు. లైసెన్సు లేని దుకాణాలపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వెల్దుర్తి కుక్కునూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన సాయికుమార్ రైతులు పాల్గొన్నారు.

వాయిదా పడ్డ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. అధికారులు మాత్రం సమావేశానికి హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. సమావేశం మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో తేదీని ప్రకటిస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు.

మాజీ ఉప సర్పంచ్ నవాజొద్దీన్ మృతి

సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-కౌడిపల్లి



కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ మాజీ ఉప సర్పంచ్ నవాజొద్దీన్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునితారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నవాజొద్దీన్ కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నవాజొద్దీన్ టిఆర్ఎస్ పార్టీకి ఎంతో కష్టపడి పనిచేసిన వ్యక్తి అని, అతని కుటుంబాన్ని పార్టీ నుంచి ఆదుకుంటామని భరోసా కల్పించారు.



తోర్నాల గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని తోర్నాల గ్రామంలో స్మశాన వాటిక డంపింగ్ యార్డ్‌లకు పైప్‌లైన్ పనులను మద్దూరు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, సర్పంచ్ తాళ్లపల్లి రాజమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుల యాదగిరి మాట్లాడుతూ గ్రామంలో స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ దగ్గర మంచినీటి వసతి కోసం తన నిధుల నుంచి రూ.3.50 లక్షలు కేటాయించి పైప్ లైన్ వేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి పరుశరాములు, వార్డు సభ్యులు తుషాలపురం బాలయ్య, పేరం రవీందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోనెపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు సుందరగిరి రమేష్, గోనపల్లి రాజయ్య, బత్తిని శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఆకుల కనకయ్య, నాయకులు సుందరగిరి బాలయ్య, చొప్పరి కొమురెల్లి, పాల్గొన్నారు.

ఆరవ రోజుకు చేరిన సమ్మె



నవతెలంగాణ- దౌల్తాబాద్

వీవోఏల నిరవధిక సమ్మె ఆరవ రోజు పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో మండల మహిళ సమాఖ్య కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో వివోల మండల అధ్యక్షుడు సంద యాదగిరి మాట్లాడుతూ ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వికేఏలకు కనీస వేతనం రూ.26 వేలు అందించడంతోపాటు ఉద్యోగ భద్రత ,ఆరోగ్య భీమా,ప్రమాద భీమాగా రూ. 10 లక్షలు ఇవ్వాలన్నారు. అర్హత గల వివోఏ లకు సీసీగా ప్రమోషన్ ఇవ్వాలని, వికేఏ ఐడి కార్డ్స్ ఇవ్వాలని కోరారు. పని భారంతో వికేఏలను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. వివోఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏలు కవిత, అనిత, రజిత,నవణిత,సంగీత, శివలక్ష్మి,బాల్ రెడ్డి, మహేందర్, సురేందర్, భిక్షపతి, గోపాల్ నాయక్, ఆయా గ్రామాల వికేఏలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హస్తాల్లోనే గ్రామ పరిశుభ్రత

- తోటపల్లిలో యుద్ధప్రాతిపదికన ఇంకుడు గుంతల నిర్మాణం



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజల హస్తాల్లోనే గ్రామ పరిశుభ్రత దాగివుందని, ఇంకుడు గుంతలతో మురుగు నీరుకు స్వస్తి పలకవచ్చని సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో యుద్ధప్రాతిపదికన చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను సర్పంచ్ నర్సింగరావు పరిశీలించారు. గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి అవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెత్తను చెత్త బండికి ఇవ్వాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల



నవతెలంగాణ-సిద్దిపేట

తడి, పొడి, హానికర చేతను వేరువేరుగా మీ ఇంటి ముందుకు వచ్చే చెత్త బండికి ఇవ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు ప్రజలకు సూచించారు. 35వ వార్డులో చెత్త బండితో కలియతిరుగుతూ తడి-పొడి, హానికరమైన చెత్త వేరు చేయు విధానం పట్ల ప్రజలకు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, స్థానిక కౌన్సిలర్ భూంపల్లి శ్రీలత శ్రీహరితో కలిసి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, డా.శాంతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మష్రుమ్ పెంపకంపై ట్రైనింగ్



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని నర్సాపూర్ సరిక్షా సేవా సంస్థ, ఇంట్ర టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి అగ్రికల్చర్ సస్టైనబులిటీ ప్రాజెక్టు ద్వారా కిసాన్ సేవా కేంద్రం నుంచి నర్సాపూర్ గ్రామ మహిళలకు స్వయం ఉపాధి కొరకు మష్రుమ్ పెంపకంపై ట్రెనింగ్ ఇచ్చారు. మష్రుమ్ పెంపకం కోసం ట్రెనింగ్‌తో పాటు మష్రుమ్ బెడ్స్ పంపకం డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ కిసాన్ సేవా కేంద్రం మేనేజర్ గగన్ శర్మ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సందీప్ మష్రుమ్ ట్రేనర్ బాలస్వామి, ఫీల్డ్ ఆఫీసర్ లావణ్య పాల్గొన్నారు

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన తహసీల్దార్



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను తహసిల్దార్ భూపతి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో ఎన్నో కుటుంబాలను ఆదుకుంటుందన్నారు. మండలంలో లద్నూర్ 3, సలాక్ పూర్ 5, నర్సాయపల్లి 3, రేబర్తి 2 , ధర్మారం 1, వల్లంపట్ల 1, మర్మముల 1, మొత్తం 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్,, జీడికంటి సుదర్శన్, ఆలేటి రజిత యాదగిరి, రేబర్తి ఉపసర్పంచ్ డాకూరి లక్ష్మీ వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బోల్లి యాదగిరి, వార్డు సభ్యులు మంద సుమన్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఆర్పీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఆర్పీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆర్పిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మంచే నర్సింహులు, జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీమతిలు అధికారులను డిమాండ్ చేశారు. బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ఆర్పీల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మాలో పనిచేయుచున్న ఆదికారి ఆర్పీలపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సుకు వినతి పత్రం ఇచ్చిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభన్ , ఉపాధ్యక్షులు బాలు, ఆర్పీలు పద్మ , జ్యోతి , నవ్య తదితరులు పాల్గొన్నారు.

మహంకాలమ్మ విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో గల శ్రీ మహంకాలమ్మ దేవాలయంలో అమ్మ వారి విగ్రహ పున: ప్రతిష్ట ఉత్సవాలు సోమవారం నుంచి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం అధివాసాంగ ఆవాహిత దేవతా హెూమములు, పూజలు, మూలమంత్ర హవనం, ధాన్యాధివాసము, పుష్పాదివాసము, శయ్యాధివాసము, మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ తడ అండు గౌడ్, ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసి చైతన్య శంకర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, నిర్వాహకులు మొర్సు ప్రశాంత్ రెడ్డి, మొర్సు నరసింహారెడ్డి మొర్సు చంద్రశేఖర్ రెడ్డి, విభిషన్ రెడ్డి రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, పి.కృష్ణా రెడ్డి, పురోహితులు మాధవ శర్మ, బావనంద శర్మ, కార్తీక్ శర్మ,నాయకులు బాపురెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అజయ్ రెడ్డి, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, కిశోర్ రెడ్డి, శంకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

రైతు బంధు పేరిట ఇన్పుట్ సబ్సిడీ ఎత్తివేసిన ఘనత కేసీఆర్‌దే

- కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎకరాకు రూ.5 వేలు రైతుబంధు ఇచ్చి గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్పుట్ సబ్సిడీలు మొత్తం ఎత్తివేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నరసింహారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డిలు అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే టీఆర్ఎస్ ప్రభుత్వం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రైతు ఆగ్రహంతోనే కూలి పోవడం ఖాయమన్నారు. అనంతరం కాంగ్రెస్ కిసాన్ సెల్ బెజ్జంకి మండల అధ్యక్షునిగా రోడ్డ మల్లేశంను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. సమావేశంలో రత్నాకర్ రెడ్డి, దామోదర్, వెంకటేశ్వరరావు, శ్రావణ్, రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

వీవోఏలపై వేధింపులు ఆపాలి

- ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య









నవతెలంగాణ- గజ్వేల్

ఐకేపీ వీవోఏల సమ్మె రాష్ట్రవ్యాప్తంగా 36 రోజులుగా చేస్తున్నారని, ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలు జరపకుండా ఏపీఎం గ్రామ సమైక్య సంఘాల ద్వారా షోకాజు నోటీసులు జారీ చేస్తూ వేధిస్తున్నారని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య విమర్శించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీవోఏలపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ధర్నాలు పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా వేతనాలు పెంచాలని ఎదురుచూసినా, ప్రభుత్వం మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించకపోవడంతో ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ మంత్రులు ఉప ఎన్నికల సందర్భంగా వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. గ్రామ సమైక్య సంఘాల ద్వారా, మండల సమైక్యల ద్వారా వివోఏలకు జారీ చేసిన షోకాస్ నోటీసు లను వెనకకు తీసుకోవాలన్నారు. ఏపీఎం, సీసీల బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీ ఐ టీ యూ మండల కార్యదర్శి రంగారెడ్డి వెంకట చారి వివోఏ లు నిఖిత, బిక్షపతి ,లతా, రేణుక, సంతోష ,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటరురల్

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలిని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సీసీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయలన్నారు. గ్రామాలలో మహిళల చేత గ్రూపులు, సంఘాలు ఏర్పాటు చేయడంలోను, ప్రభుత్వము అందించే ప్రతి పథకాన్ని ప్రభుత్వానికి మహిళలకు మధ్య వారధిగా ఉంటూ పని చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడము ఏమిటి అని ప్రశ్నించారు. వివోఏ లకు రూ. 10 లక్షల సాధారణ,ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5లక్షలు కల్పించాలని, మహిళలకు ఇచ్చినటువంటి రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఐకేపీ వి వో ఏ యూనియన్ నాయకులు రాజు చంద్రకళ, రవి, సుజాత సీఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. మంగళ వారం మిరుదొడ్డి మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న వీవోఏలకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు వుండరని చెప్పిన పాలకుల మాటలు గత 8 ఏళ్ళుగా ఆచరణలో కి రాలేదన్నారు.వికేఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి . కనీస వేతనం 26000 వేలు చెల్లించాలని అన్నారు,వి ఓ ఏ లకు భీమా సౌకర్యం 10 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. సెల్ఫ్ నుండి కనీసం గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు.వెంటనే గుర్తింపు కార్డులను అందజేయాలని అన్నారు. విఎఓలు గా రాష్ట్ర వ్యాప్తంగా వున్న 18 వేల మంది వివఓలో 90 శాతం దళిత బహుజన మహిళలేనన్నారు. సమ్మె చేస్తున్న విఎఒల తో ప్రభుత్వం చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివో ఎలా మండల అధ్యక్షురాలు యమునా స్వప్న మంగమ్మ లక్ష్మీ లావణ్య సుమలత తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

వీవోఏల సమస్యలను పరిష్కరించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. సీఐటీయూ, వీవోఏల ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేటఅర్బన్ రూరల్ మండలాల సమైక్య కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వీవోఏలను గుర్తించి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఏపీఎం, సీసీల వేధింపులను అరికట్టాలన్నారు. గ్రామాలలో మహిళల చేత గ్రూపులు, సంఘాలు ఏర్పాటు చేయడంలో, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రభుత్వానికి మహిళలకు మధ్యవారధిగా ఉంటూ పని చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వీవోఏలకు రూ.10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షలు కల్పించాలని, మహిళలకు ఇచ్చిన రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో ఐకేపీ వి వో ఏ యూనియన్ నాయకులు రాజు చంద్రకళ, రవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి







నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి, ఎంపీటీసీ మాష్టి సుమలత కనకయ్యలు కోరారు. మంగళవారం మండలంలోని పెద్దమసాన్ పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలని, కంటి అద్దాలతో పాటు మందులు, శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆరోగ్యంకు పెద్ద పీట వేయడం గొప్ప విషయం అన్నారు. తొగుట మండలంలో ఇప్పటి వరకు 16 వేల మందికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి దగ్గరి చూపు అద్దాలు, మందులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. 5500 మందికి దూరం, రెండు చూపుల కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్ సీ వైద్యులు రాదా కిషన్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ అల్వాల రాజిరెడ్డి, ఎంపీవో చందన, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో మర్కుక్ వైస్ ఎంపీపీ పాండు గౌడ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, సర్పంచ్ మొండి బిక్షపతి,తో కలసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ అందత్వ నిర్మూలన కోసం ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్లాస్టిక్‌ను నిషేధించాలని స్టీల్ ప్లేట్లను ఫంక్షన్ హాల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, ఉపసర్పంచ్ కనకయ్య, పంచాయతీ కార్యదర్శి విద్యా వికాస్ రెడ్డి, డీఈవో గణేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ ఎంలు, ఆశావర్కర్లు, తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పేదవారికి ఎంతో మేలు జరుగుతోందని సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం, తడకపల్లి గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో వెళ్లి ట్రీట్మెంట్ చేసుకోలేని పేదవారికి ఈ కంటి వెలుగు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్పొరేట్ స్థాయి దీటుగా ఇక్కడ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు అద్దాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కంటి సమస్యలు ఉన్నవారికి ఎంతో లబ్ధి చేకూరిందని అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో అన్ని గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించామని అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ అల్లం ఎల్లం, ఎంపీడీవో సమ్మిరెడ్డి, స్థానిక సర్పంచ్ మంగ భాస్కర్, ఎంపీటీసీ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీనివాసరావు, రూరల్ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, ఏఎన్ఎం లీలావతి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ‘విశ్వతేజ’కు రాష్ట్రస్థాయి మార్కులు



కె.హాసిని













నవతెలంగాణ- గజ్వేల్

ఇంటర్మీడియట్ 2023 ఫలితాల్లో విశ్వతేజ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ శౌరయ్య, ప్రిన్సిపాల్ కొడారి రాజు తెలిపారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపిసిలో కె.హాసిని 464/470 (స్టేట్ 5వ ర్యాంకు), సిఇసి హెచ్.హన్సిక 485/500 (స్టేట్ ర్యాంక్),బైపిసిలో పి.రిషిత 420/440,ఎంఇసిలో ఈ.ఈశ్వర్ 437/500...ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపిసిలో పి.కృపాకర్ 982/1000,బైపిసీలో బి.శ్రీనివాస్ 979/1000, సీఈసీలో సి.హెచ్. జ్యోతి 979/1000 (సిద్దిపేట జిల్లా టాపర్).. మార్కులు సాధించి కళాశాలకు వన్నె తెచ్చారని కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రారంభం నుండి మంచి ఫలితాలతో ముందుకు వెళుతుందని వారు పేర్కొన్నారు. మంచి ఫలితాలు వస్తున్నాయని ప్రిన్సిపాల్ కొడారి రాజు తెలిపారు. కళాశాలపై చేసే దుష్ప్రచారాలను తల్లిదండ్రులు నమ్మవద్దని కోరారు.

వరిదాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- గన్ని బ్యాగుల కొరత లేకుండా చర్యలు
- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

వరిదాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, గన్ని బ్యాగుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో చేపట్టిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో దాదాపు 35 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన ధాన్యం మొత్తం ఒకేసారి చేతికి అందిరావడముతో పంట మొత్తం కొనుగోలు కేంద్రాలను తీసుకురావడంతో కొంత జాప్యం జరుగుతోందన్నారు. రైతులు అధైర్యపడవద్దన్నారు. పండించిన చివరి ధాన్యం వరకు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. సివిల్ సప్లై అధికారులు వరిదాన్యం రైస్ మిల్లర్లకు తరలించడానికి అవసరమైన మేరకు లారీలు అందుబాటులోకి వచ్చేలా చూడటం జరుగుతుందన్నారు. వర్షంకాలం వస్తున్న తరుణంలో అకస్మాత్తుగా వర్షాలు పడితే తడచిపోకుండా ఉండేందుకు గ్రామాల్లో అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగుల కొరతలేకుండా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారి కి నేరుగా గన్ని బ్యాగులు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మార్కెట్ కమిటి సెక్రటరీ జాన్వెస్లీ సూపర్వై జర్ మహిపాల్, మార్కెట్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి



నవతెలంగాణ-జగదేవపూర్

వీఓఏలను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో గల ఐకెపి వద్ద ధర్నా చేస్తున్న విఓఎలను కలిసి వారికి సీఐటీయూ సంఘీభావం తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రూ.10 లక్షల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె చేపట్టి మంగళవారం నాటికి 14 రోజులు చేరుకుందన్నారు. వివోఏలను ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ఇప్పటికైనా వీఓఏల సమస్యలను పరిష్కరించి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. సమ్మెకు మద్దతు తెలిపిన డీసీసీబీ మేనేజర్ నాగభూషణం మాట్లాడుతూ విఓఏల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలన్నారు. వారికి తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విఓఏల సంఘం మండల అధ్యక్షులు నర్ర కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, సరళ, వినోద,విజయ, సుదర్శన్, జహిద వివిధ విఓఏలు పాల్గొన్నారు.

రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో ఏవో రామ కృష్ణ మంగళవారం రైతులకు జీలుగా విత్తనాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జీలుగా విత్తనాలను 65% సబ్సిడీతో అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, రైతులు తమ పంట పొలాలలో జీలుగ విత్తనాలు చల్లుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, ఏ ఈ ఓ లు రాకేష్ ,అఖిల్, ఆగ్రోస్ ప్రతినిధి మనోహర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ సెల్ మండలాధ్యక్షుడిగా రొడ్డ మల్లేశం



నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నూతన మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన రొడ్డ మల్లేశం నియామకమయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కిసాన్ సెల్ జిల్లాధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి,నాయిని నర్సింహ రెడ్డి రొడ్డ మల్లేశంకు నియామకపత్రం అందజేశారు. తనపై నమ్మకంతో కిసాన్ సెల్ మండలాధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షులకు, మండల నాయకులకు రొడ్డ మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, నాయకులు శ్రావణ్, ఒగ్గు దామోదర్, డీవీరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తొగుట

మండలంలోని పెద్ద మసాన్ పల్లి గ్రామంలో ఎల్ల మ్మ వార్షికోత్సవ మహోత్సవాల్లో మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఎల్లమ్మ జమదగ్ని కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లి దయతో అందరూ చల్లగా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వ హించిన వారిలో సర్పంచ్, ఎంపీటీసీలు మెట్టు వర లక్ష్మి స్వామి,మాష్టి సుమలత కనకయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష డు ఉల్లేంగుల సాయి కుమార్, జర్నలిస్టులు అని మెల్ల బాలనర్సయ్య, అల్వాల కృష్ణా గౌడ్, జూపల్లి నర్సింలు, మహేష్, మాదాసు నాగరాజు, ఎండీ షఫీ, ఉప సర్పంచ్ అల్వాల రాజిరెడ్డి పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ ప్రకటనపై జేపీఎస్ ల హర్షం

ఎంపీడీఓ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రోబీషీనరీ కాలం ముగిసిన జేపీఎస్‌లను క్రమబద్ధీకరణ చేయాలని చేపట్టిన జేపీఎస్‌ల సమ్మె ఫలితానిచ్చింది. ఎట్టకేలకు జేపీఎస్‌లను క్రమబద్ధీకరణ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో మండలంలోని జేపీఎస్‌లు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద జేపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చింతలపల్లి సంజీవ రెడ్డి హజరై సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దారం తిరుపతి రెడ్డి, మండలంలోని అయా గ్రామాల జేపీఎస్‌లు హజరయ్యారు.

కేసీఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ -సిద్దిపేట అర్బన్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం సిద్దిపేటలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పనిని గుర్తించి తమపై బాధ్యత ఉంచుతూ రెగ్యులరైజేషన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రికి ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. త్వరలోనే రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి తమ కోరిక నెరవేరుస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినోద్, శ్రీవాని, భవాని తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డులో కోట్ల రూపాయలతో అభివృద్ధి

- బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని తొమ్మిది ఏళ్లలో ఊహించని విధంగా హుస్నాబాద్ పట్టణం ప్రతి వార్డులో కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణలోని రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో 9 వార్డ్‌ల పట్టణ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకప్పుడు హుస్నాబాద్ నియోజకవర్గం కరువు ప్రాంతంగా ఉండేదన్నారు. నేడు ఎండా కాలంలో కూడా చెరువులు అలుగులు పారుతున్నాయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా పరుగులు పెడుతోందన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అందిస్తున్నామన్నారు. ఒక్క హుస్నాబాద్ పట్టణంలో రూ 59 లక్షలు పెన్షన్ల రూపంలో 8 వేల మంది లబ్ది పొందుతున్నారన్నారు. పట్టణం, గ్రామాల్లో చర్చ జరిగేలా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు చొరవ తీసుకొని పార్టీని ముచ్చటగా



మూడోసారి అధికారంలోకి తెచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమన్వయం కోసమే అత్మీయ సమ్మేళనాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నర్సన్నపేటలో కొనసాగుతున్న నాభిశిలా ప్రతిష్ఠ కార్యక్రమం

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల పరిధిలోని సిఎం కేసీఆర్ దత్తత గ్రామమైన నర్సన్నపేటలో నాభి శిలా ప్రతిష్ఠ కార్యక్రమం మంగళవారం రెండవ రోజు వేద పండితుల మంత్రోచ్చరణలతో మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్కుక్ మండల జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వూడెం శ్రీనివాస్ రెడ్డి, కానుగంటి మహేందర్ రెడ్డి, కానుగంటి మాధవరెడ్డి, కానుగంటి ఎల్లారెడ్డి, బూకల పర్వతాలు ,కానుగంటి మహిపాల్ రెడ్డి, వూడెం జశ్వంత్ రెడ్డి, వూడెం స్వామి రెడ్డి, శేకటి ఐలయ్య,నాభి శిలా పూజలో పాల్గొన్న 11 మంది జంటలు పసుపు వస్త్రాలు ధరించి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా



నిలిచారు. గ్రామ ఉత్సవ కమిటి సభ్యులు పరశ్వర్ రెడ్డి, వి. ప్రభాకర్ రెడ్డి, యం. తిరుపతి,వి. యాదవ రెడ్డి,భాస్కర్ యాదవ్,వై. వెంకటేష్ యాదవ్,యం. మధుసూదన్ రెడ్డి,కె.మహేందర్ రెడ్డి,కె.మహిపాల్ రెడ్డి, యం. మల్లారెడ్డి, జె. బాబు యాదవ్, బి.వెంకటేష్ యాదవ్, యన్. నర్సింలు యాదవ్, యస్. ఐలయ్య యాదవ్, బి. శ్రీశైలం యాదవ్, యన్. బాలయ్య యాదవ్, ఆర్. వెంకటస్వామి గౌడ్, వై. కనకయ్య ముదిరాజ్, ఆర్. సత్యనాయణ ముదిరాజ్, బాలనర్సయ్య గిల్క, తదితరులున్నారు.

రూ.100 ఇస్తేనే ఉచిత రేషన్ బియ్యం

- రేషన్ కార్డుల ముద్రణ పేరిట ప్రతి కార్డుదారుడి నుంచి వసూల్
- గుండారంలో డీలర్ కుటుంబ సభ్యుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

నవతెలంగాణ-బెజ్జంకి

రూ.100 ఇస్తేనే వచ్చే నెల నుంచి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తామని రేషన్ డీలర్ కుటుంబ సభ్యులు హూకుం జారీ చేస్తున్నారని మండల పరిధిలోని గుండారం గ్రామంలోని రేషన్ కార్డుదారులు ఆరోపించారు. నూతన రేషన్ కార్డుల ముద్రణ పేరిట రూ.100 కార్డుదారుల నుంచి రేషన్ డీలర్ కుటుంబ సభ్యులు కొద్దిరోజులుగా వసూళ్లు చేస్తుండడం మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వార సామాన్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే కార్డుదారుల నుంచి డీలర్ కుటుంబ సభ్యులు రూ.100 వసూళ్లకు పాల్పడడంపై గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డులున్న వారి నుంచి నూతన రేషన్ కార్డుల ముద్రణ పేరిట వసూళ్లు చేయడం సామాన్యులను దోపిడీ చేయడమేనన్నారు. అధికారులు స్పందించి డీలర్‌పై విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరారు. డీలర్ కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్న తీరుపై నాయిబ్ తహసీల్దార్ పార్థసారధిని వివరణ కోరగా నూతన రేషన్ కార్డుల ముద్రణ పేరిట రూ.100 వసూళ్లు చేసిట్టు తమ దృష్టికి వచ్చిందని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు చేపడుతామని తెలిపారు.

మహర్షి పేరుతో శ్రీ చైతన్య పాఠశాల నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహర్షి పాఠశాల ఎదుట ధర్నా

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని మహర్షి పాఠశాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా శ్రీ చైతన్య పాఠశాల పేరుతో యాజమాన్యం అడ్మిషన్లు తీసుకోవడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం మహర్షి పాఠశాల ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మహర్షి పేరుతో శ్రీ చైతన్య పాఠశాల నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు నెలల నుంచి చేర్యాలలో అడ్మిషన్, ప్రచారం



చేస్తున్నారని పలుమార్లు మండల, జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, నితిన్, రాకేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చడం కోసమే బస్సును ప్రారంభించాం

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రయాణికుల అవసరాలు తీర్చడం కోసమే సిద్దిపేట నుంచి కొమరవెల్లి, రాజాపేట, తుర్కపల్లి, బొమ్మల రామారం మీదుగా ఈసీఐఎల్ వరకు బస్సును ప్రారంభించడం జరిగిందని సిద్దిపేట అసిస్టెంట్ మేనేజర్ మహేశ్వరి, రాంసాగర్ సర్పంచ్ రవీందర్‌లు తెలిపారు. సోమవారం సిద్దిపేట బస్సు డిపోలో సిద్దిపేట నుంచి ఈసీఐఎల్ వరకు సిద్దిపేట, నల్గొండ, జనగాం, మేడ్చల్ జిల్లాల మీదుగా వెళ్లే బస్సును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రజల కోరిక మేరకే ఈ బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందన్నారు. ఇది రోజుకు రెండు ట్రిప్పులు తిరుగుతుందన్నారు. మారుమూల గ్రామాలను



కలుపుతూ నాలుగు జిల్లాల మీదుగా ఈ బస్సు వెళ తుందన్నారు. ఇదేంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పై అధికారుల సూచన మేరకు వేసవి కాలం సందర్భంగా మధ్యాహ్నం కార్మికులకు, బస్సు డ్రైవర్లు , కండక్టర్లు అందరికీ మజ్జిగ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ఆర్టీసీ సిబ్బంది మల్లేశం, బిక్షపతి , కనకయ్య , కొండల్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి టాపర్స్‌ను సన్మానించిన రిలయన్స్ ట్రెండ్స్ సంస్థ



నవతెలంగాణ-చేర్యాల

పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి,పెద్ద రాజపేట గ్రామాల ఉన్నత పాఠశాలల టాపర్స్ ఐశ్వర్య, కీర్తన, అక్షితలను మంగళవారం మండల కేంద్రంలోని రిలయన్స్ ట్రెండ్స్ సంస్థలో సేల్స్ మేనేజర్ దండు దయా కర్ సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కిష్టయ్య, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, బాలభాస్కర్, నూజాహత్ జహాన్, విజయ్ కుమార్, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన మంగ విజయ్ సంతోషల దంపతులు గత కొద్ది సంవత్సరాల కిందట మృతి చెందారు. మంగళవారం నిరుపేద కుటుంబానికి చెందిన మంగ శిరీష వివాహానికి ఉప్పల శ్రీనివాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా పంచ స్వామి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి ఉప్పల శ్రీనివాస్ ఫౌండేషన్ ముందుకొచ్చి తన వంతు సహాయం చేస్తుందని తెలిపారు. పుస్తె మట్టెలు అందజేసిన ఉప్పల శ్రీనివాస్ ఫౌండేషన్‌కు వధువు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూసపల్లి యాదగిరి, ఎస్సీ సంఘం సభ్యులు మంగ గోపి, బిక్షపతి, ఎల్లం, రమేష్, బాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్ పాస్

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణ పరిధిలోని దివ్యాంగులకు మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చొరవతో టీఎస్ఆర్టీసీ ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, కమిషనర్ సంపత్ కుమార్‌లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ బస్ పాస్‌లను పొందుటకు అర్హులైన దివ్యాంగులు వారి సదరం సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను బుధవారం నుంచి సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలోని సిటిజెన్ చార్టర్ విభాగంలో అందజేయాలని సూచించారు. పట్టణంలోని దివ్యాంగులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు....

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ దుబ్బాక రూరల్



నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని పద్మనాభుని పల్లి గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో మిషన్ లైఫ్ స్టైల్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పోస్టర్ ఆవిష్కరించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యువజన సంఘాల బాధ్యులు బాయికాడి లక్ష్మణ్, మాట్లాడుతూ పర్యావరణం సంరక్షణ అనేది ప్రతి యువకున్ని బాధ్యతని అన్నారు. సహజ వనరులను పొదుపుగా వాడాలన్నారు. ప్లాస్టిక్ ని సాధ్యమైనంత వరకు నిషేధించాలని ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ సంచులను వాడాలని పేర్కొన్నారు.తదనంతరం సామాజిక కార్యకర్త ముక్కపల్లి సాగర్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి వ్యక్తి మొక్కలను నాటాలని వాటిని సంరక్షించుకోవాలన్నారు. రైతులు రసాయనాలు లేకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని రసాయనాలకు దూరంగా ఉండాలని సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉన్నదని అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యవంతమైన స్వచ్ఛమైన జీవితాన్ని ఆస్వాదించాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీధర్, హరి సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితుడికి అప్పగించిన ఎస్ఐ

నవ తెలంగాణ కొండపాక



కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ని మేదినీపూర్ గ్రామానికి చెందిన నరేష్ తన ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువ చ్చిన ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయించారు. ఈ యాప్ ద్వారా పోయిన ఫోను రికవరీ చేసి బాధితునికి కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజు అందజేశారు.

ఉత్తమ బీఎంసీగా రామునిపట్ల

నవతెలంగాణ - చిన్నకోడూరు



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీ అవార్డు రామునిపట్ల గ్రామ బీఎంసీ ఎంపికైనట్లు రామునిపట్ల గ్రామ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ తెలిపారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం ను ప్రతియేడు మే 22న జరుపుకుంటారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బయోడైవర్సిటీ చైర్మన్ రజత్ కుమార్ ఉత్తమ బిఎంసి అవార్డు రామునిపట్ల గ్రామ బిఎంసి అధ్యక్షుడు సర్పంచ్ శ్రీనివాస్ కి సోమవారం అందజేశారు.

దళితుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ రాయపోల్



ఈ నెల 30వ తేదీన దుబ్బాక నియోజకవర్గ స్థాయి దళితుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు దుబ్బాక నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం కమిటీ సభ్యులు కరికే శ్రీనివాస్, ర్యాకం శ్రీరాములు, వనం రమేష్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ స్థాయి దళితుల ఆత్మీయ సమ్మేళనం మే 30వ తేదీన అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని ఎస్. .బి.ఆర్ గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముంగిస్ పల్లి సర్పంచ్ స్వామి, రాయపోల్ మండల ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తాడెం కృష్ణ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రాజు, నాయకులు విష్ణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాల పనులపై దృష్టి సారించాలి

నవ తెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గరలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ దుబ్బాక కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ మంగళవారం తన సిబ్బందితో ఎమ్మెల్యే రఘునందన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఐటిఐ కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని,కళాశాలకు మరిన్ని కొత్త ట్రేడ్ ల మంజూరు కై కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణ చెప్పారు.పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి జూలై 1 కల్లా కళాశాల ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించినట్లు ఆయన తెలిపారు.అనంతరం కళాశాల పనులను సమీక్షించారు.కళాశాల సిబ్బంది ఫిరోజ్,రాజు,అనిల్ ఉన్నారు.

యాదవులకు ప్రభుత్వం పెద్దపీట

మంత్రి హరీష్ రావు

నవ తెలంగాణ -గజ్వేల్



తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవులకు పెద్దపీట వేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. మంగళవారం మంత్రి నివాస గృహంలో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన యాదవ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కలిసి యాదవులకు ఆత్మగౌరవ భవనాలు, ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయాలని వినతి పత్రం అందించారు. దీనిపై స్పందించిన మంత్రి హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గంలో యాదవ భవనాన్ని, ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం తనవంతు చేస్తానని హామీ ఇవ్వడమే కాకుండా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు పెద్దపీట వేసినట్లే యాదవులకు మొదటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు నూనె కుమార్ యాదవ్, వర్గల్ జడ్పిటిసి బాలమల్లు యాదవ్, కూచారం రవీందర్ యాదవ్, తూప్రాన్ ఎంపీపీ గడ్డి సప్న వెంకటేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కన్న యాదవ్, కొమురయ్య యాదవ్, తూముకుంట వెంకటేష్ యాదవ్, నూనె వెంకటేష్ యాదవ్, దాసరి కిరణ్ యాదవ్, మల్లేష్ యాదవ్, సుధాకర్ యాదవ్, మహేష్ యాదవ్, అక్కారం రాజు యాదవ్, బాబు యాదవ్ తో పాటు యాదవ సంఘం నాయకులు బాధ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 70 అంశాలు ఆమోదం

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలికను అన్నింటా ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి చెప్పారు.అందులో భాగంగానే కోట్ల రూపాయల నిధులతో పురపాలిక లోని అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టినట్లు స్పష్టం చేశారు.మంగళవారం దుబ్బాకలోని పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది.వారు మాట్లాడుతూ,కౌన్సిల్ సభ్యుల సమక్షంలో ప్రవేశపెట్టిన 70 ఎజెండా అంశాలకు 70 అంశాలు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించార న్నారు. 15 ఆర్థిక సంఘం నిధుల ద్వారా మంచినీటి సరఫరా,మురుకి కాలువల నిర్మాణం,పారిశుద్ధ్య అభివృద్ధి పనుల నిర్వాణ కోసం రూ.68 లక్షల 47 వేలు,ఏప్రిల్ 2023 మార్చి 2024 వరకు 72 మంది మున్సిపల్ సిబ్బందికి జీతాలు,ఈపీఎఫ్ సంబంధించిన రూ.1 కోటి 52 లక్షల 30,592,పట్టణ ప్రగతి నిధుల ద్వారా రూ.2 లక్షల వ్యయంతో శిథిలావస్థలో ఉన్న పాత నగర పంచాయతీ భవనం కూల్చివేత పనులు,స్వచ్ఛ సర్వేక్షన్ నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో పురపాలిక పరిధిలోని అన్ని వార్డుల్లో లిట్టర్ బీన్స్ (డస్ట్ బిన్స్) ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని వివరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,టిపిఓ గిరిధర్, కౌన్సిలర్లు,జూనియర్ అసిస్టెంట్ జ్యోతి,ఇన్చార్జ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ దిలీప్, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ ములుగు



ములుగు మండలం తునికి బొల్లారం గ్రామంలో సర్పంచ్ పావని రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్యాక్స్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాలతీలతో కలిసి ప్రారంభించారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో , ఉప సర్పంచ్ నర్సింలు , అశోక్ ఏఎన్ఎంలు శ్యామల జ్యోతి విజయలక్ష్మి ఆశా వర్కర్లు లావణ్య ప్రమీల సంధ్య ఉమా ఆప్తమాలజిస్ట్ సిభతుల్లా డీఈఓ స్వామి ఎం పి హెచ్ ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి సూపర్వైజర్ సుగుణ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



కంటి వెలుగులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఎంపీపీ లతావత్ మానస సుభాష్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండలంలోని వంగరామయ్యాపల్లిలో సర్పంచ్ వంగ విజయలక్ష్మి తో కలిసి ఎంపీపీ మానస కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కంటి వెలుగు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వార్డు సభ్యులు వైద్యాధికారులు పాల్గొన్నారు.

రేణుకా మాతకు బోనాలు

నవ తెలంగాణ
కౌడిపల్లి





పురాతన రేణుకా మాత ఆలయ వార్షికోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి హాజరయ్యారు. రేణుకా మాత ఆలయం కు గ్రామంలో ఘనంగా బోనాలు నిర్వహించారు. సర్పంచ్ అల్మాయి పేట ఎల్లం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా రేణుకా మాతకు బోనాలు నిర్వహించి మొక్కులు సమర్పిస్తారు. సునీత రెడ్డి మాట్లాడుతూ పురాతన ఆలయాల పునరుద్ధీకరణకు జాతర జరిపించడం సంతోషకరమన్నారు. గ్రామంలో పాడిపంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆమె కోరుకున్నారు గ్రామాల్లో పురాతన విగ్రహ వార్షికోత్సవాలతో కొత్త శోభ సంతరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమ్, కౌడిపల్లి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఎంపిటిసి స్వప్న కిషోర్ గౌడ్ సి డి సి మాజీ చైర్మన్ దుర్గారెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రామా గౌడ్, సర్పంచులు సంజీవ్, రమేష్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు నవీన్ రావు , మనోహర్ రెడ్డి మాజీ సర్పంచ్ పాషా తదితరులున్నారు.

రోడ్డుపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ
హుస్నాబాద్ రూరల్



పట్టణంలోని 17వ వార్డు సంజీవయ్య కాలనీ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ రోడ్డును ఆక్రమించి అక్రమంగా ఇండ్లు నిర్మించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ సుంకెం జమల్లయ్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తమ వార్డులో రోడ్డు 21 ఫీట్లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 12 ఫీటు మాత్రమే ఉందన్నారు. పది ఫీట్ల రోడ్డును కొందరు అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపెట్టారన్నారు. గత కొద్ది రోజుల క్రితం కాలనీకి చెందిన గడిపె విజయకృష్ణ అనే డ్రైవర్ కారు కిరాయికి వెళ్లి వచ్చి వారి ఇంటి ముందు పెట్టిన సమయంలో అదే కాలనీకి చెందిన అందె అజయ్ అనే వ్యక్తి కారులో వచ్చి ఆ కారును ఢీ కొట్టిందన్నారు. దీంతో కారుకు సుమారు 20 వేల నష్టం వాటిల్లిందన్నారు. రోడ్డును ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం వల్లే ప్రమాదం జరిగిందన్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయం స్థానిక కౌన్సిలర్ నాలుగేండ్లుగా చెబుతున్నా అసలు పట్టించుకోవడం లేదన్నారు. కమిషనర్ స్పందించి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు వెడల్పు చేసి కాలనీలో సైడ్ డ్రెన్ మంజూరు చేయాలన్నారు.

ఎల్లమ్మ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తొగుట

మండలం పెద్ద మాసాన్ పల్లి గ్రామంలో జరుగుతు న్న ఎల్లమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ దయతో అందరూ ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, నాయకులు కూచి మైపాల్ రెడ్డి, నవీన్, నిరంజన్ రెడ్డి, శ్రీనాకర్ రెడ్డి, అశోక్ బాబు, రమేష్, బుచ్చా గౌడ్, అంజ గౌడ్ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులకు 25 నుంచి ప్రవేశాలు



ఆదర్శ విద్యాలయ ప్రధానాచార్యులు హర్జీత్ కౌర్

నవతెలంగాణ-బెజ్జంకి : ఆదర్శ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 25 నుంచి 31 వరకు ప్రవేశాలు నిర్వహిస్తున్నట్టు ఆదర్శ విద్యాలయ ప్రధానాచార్యులు హర్జీత్ కౌర్ మంగళవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు విద్యాలయ అవరణంలోని నోటీస్ బోర్డ్ పై అందుబాటులో ఉన్నాయని. ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో ప్రవేశం పొందాలని హర్జీత్ కౌర్ సూచించారు.

తడి పొడి చెత్త రోడ్లపై వేయవద్దు



మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్త వేరుచేసి రోడ్లపై వేయ కుండా మున్సిపల్ వాహనానికి అందించాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని ఆరు ఏడవ వార్డులలో ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు. వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్తతో ఎరువు తయారు చేసుకోవాలని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు పున్న లావణ్య, చిత్తారి పద్మ, కమిషనర్ సుంకే రాజ మల్లయ్య, జాలిగాం శంకర్, రవికుమార్ కోటి, సృజన్, ఆర్ పి లు రజిత జగదీశ్వరీ , జవాన్ సారయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూడనమ్మకాలపై కోనాపూర్‌లో పోలీసుల కళాజాత



నవతెలంగాణ- కొల్చారం

మూడనమ్మకాలపై కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో పోలీసులు మంగళవారం రాత్రి కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. మూఢనమ్మకాలు, అసాంఘిక కార్యకలాపాలు, నేరాల అదుపులో పోలీసులకు ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే వరకట్న దురాచారం, షీ టీమ్స్ కార్యకలాపాలు, పోలీస్ స్టేషన్ల ద్వారా సత్వర న్యాయం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, కళాబృందం ఇంచార్జ్ మల్లయ్య, బృందం సభ్యులు సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నెంటూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యమాన్ని ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందత్వ నివారణకై కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది కావున ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లత, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు నాగరాజు,వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ రంగ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట : అక్కన్నపేట మండలం పరిధిలోని మోత్కులపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని అక్కన్నపేట ఎంపీపీ శ్రీమతి మాలోతు లక్ష్మీ బిల్ నాయక్ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా పేద వర్గాలకు ఆరోగ్యంగా పేద ప్రజలు ఉండాలని రాష్ కేసీఆర్ గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నారని కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు గొర్ల కుమారస్వామి, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు, స్థానిక ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, బీఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షులు ఏల్పుగొండ రవీందర్, మార్కెట్ డైరెక్టర్ పంజా సంపత్మా లోత్ సీతారాం నాయక్, సీనియర్ నాయకులు బావు, సది, మండల ఐలోని అందే తిరుపతి, గొర్ల ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం





నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదర్శులను క్రమబద్ధీకరించినం దుకుగాను సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మహమ్మద్ అరీఫ్ హుస్సేన్,మాదవి, కవిత, భాగ్యలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరనకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో మంగళవారం పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. క్రమబద్ధీకరణకు సంబంధించి విధివిధానాలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఎంపిటిసి వీణా సుభాష్ గౌడ్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరేషన్ నిర్ణయం పట్ల జేపీఎస్ , ఓపిఎస్‌లు చేగుంట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాసుల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఉద్యోగులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల సర్వీసును తమ శ్రమను, గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద మేరీ, చేగుంట జెపిఎస్ కాయితి సంతోష్, కుమార్, ప్రియాంక, రోజా, ఎల్లం, ప్రశాంత్, సమీనా, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు విజయ్ పాల్ రెడ్డి, రాణమ్మ, నాగభూషణం, ఓపీఎస్‌లు నగేష్, కృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచెడ్

జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు (జేపీఎస్) క్రమబద్ధరించినందుకు మంగళవారం చిలిపిచెడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మండల పంచాయతీ సెక్రెటరీల అధ్యక్షుడు జితేందర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ సెక్రెటరీ అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినందుకు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. నాలుగేళ్ల నుంచి గ్రామపంచాయతీల రూప రేఖలు మార్చడంతో సీఎం కేసీఆర్ ఆదేశాలకనుగుణంగా పనిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశి ప్రభ, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

9350 మంది జూనియర్ పంచాయతీ రాజ్ కార్యదర్శులను తెలంగాణ సర్కారు పర్మినెంట్ చేయడం హర్షించదగ్గ విషయమని టీఎన్జీవో పంచాయతీ కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు రఘు రామకృష్ణ, దుబ్బాక మండల జూనియర్ పంచాయతీ సెక్రటరీ సంఘం అధ్యక్షులు పూర్ణ చందర్, పంచాయతీ జనరల్ సెక్రటరీ (కార్యదర్శి) మల్లేశం అన్నారు. మంగళవారం దుబ్బాకలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి పంచాయతీ సెక్రటరీలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ అభివృద్ధిలో మరింత ఉత్సాహంతో పని చేస్తామన్నారు. సీఎం కేసీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీవో నరేందర్ రెడ్డి, ఎంపీడీఓ భాస్కర శర్మలను జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు వారిని శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ సెక్రెటరీలు వజ్రమ్మ, మల్లేశం, శ్రీనివాస్, దుబ్బాక మండల జూనియర్ పంచాయతీ సెక్రటరీల అధ్యక్షుడు పూర్ణచందర్, కార్యదర్శి మల్లేశం,జూనియర్లు శిరీష్, బాలు, స్వాతి, చంద్రం, శృతి, సునీత ఉన్నారు

నవ తెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని ఎప్పుడు మర్చిపోదని ఎంపీపీ గజ్జల సాయిలు మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణలు అన్నారు. మిరుదొడ్డి మండలం కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రెగ్యులర్ చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఉద్యోగి పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఇచ్చిన మాటను కెసిఆర్ ఎప్పుడు మర్చిపోని ప్రభుత్వమే తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేష్, ఉషారాణి, సుమన్, రవీందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీ బీలు ఆధ్వర్యంలో మంగళవారం సీఎం చిత్రపటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, మండల సిబ్బంది అధికారులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యూలర్ చేస్తామని సిఎం ప్రకటించిన సందర్భంగా మర్కుక్ మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు మంగళవారం సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శులు వికాస్,నీలిమా, సిద్దేశ్వర్, శైలేష్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, సంగీత, రేఖా, శ్వేత,, వాణి, తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ గురించి సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నందుకు సిద్దిపేట రూరల్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ శ్రీ దేవి చెందేర్ రావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, హరీష్ రావు చిత్ర పటాలకు జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎర్ర ఎల్లం, పంచాయతీ కార్యదర్శులు రంజిత్ కుమార్, రాజు, జీవన్ రెడ్డి, సునయన రాణి, శిల్ప, పాల్గొన్నారు

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జూనియర్ గ్రామపంచాయతీ సెక్రటరీలను రెగ్యులరైజ్ చెయ్యాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గజ్వేల్ మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ జూనియర్ సెక్రెటరీల తోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పీటిసి పంగా మల్లేశం, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధసు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ జేజేల వెంకట్ గౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, ఎంపిటిసి అశోక్, పాల రమేష్ గౌడ్, గజ్వేల్ మండలంలోని వివిధ గ్రామాల జూనియర్ పంచాయతీ సెక్రటరీలు తదితరులున్నారు.



















నవతెలంగాణ-చేర్యాల

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల కార్యదర్శులు మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల రాష్ట్రంలో ఉన్న 9355 మంది కార్యదర్శుల జీవితాల్లో వెలుగు నింపినట్లు అయిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్ణాకర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వానకాలం రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామ క్లస్టర్ పరిధిలో గల ఖలీల్ పూర్, గంగ్వార్, మిర్జాపూర్ (బి) గ్రామాల వ్యవసాయ రైతులు ఖరీఫ్ వానకాలం పంట రైతుబంధుకు కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏఈఓ సనిత్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగా పట్టా పాస్‌బుక్ వచ్చిన వారు.. గతంలో పట్టా పాస్ పుస్తకం ఉండి రైతుబంధు రానివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 6305924157 నెంబర్ ద్వారా తనను ఫోన్‌లో సంప్రదించాలన్నారు.



రైతులు సంఘటితం కావాలి

నవతెలంగాణ-తొగుట

రైతులు సంఘటితం అయితేనే వారికి బంగారు భవిత ఉంటుందని ఏకలవ్య ఫౌండేషన్ చైర్మెన్ వేణుగో పాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని వెంకట్రావు్ ఎట గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల సంఘంను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. అసంఘటిత రంగంగా ఉన్న రైతులు తమ అభివృద్ధి కోసం సంఘటితం కావాలన్నారు. సంప్రదాయ వరి పంట స్థానంలో ఆదాయం అందించే వాణిజ్య పంటలు సాగు చేయాలన్నారు. గ్రామాల్లో మహిళా, రైతు సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతు ఉత్పత్తి సంఘాలలో పెద్ద ఎత్తున రైతులు సభ్యత్వం తీసుకోవాలని సూచించారు.మర్కుక్ మండల వ్యవసాయ అధికారి శ్రీ నాగేంద్ర రెడ్డిని కలిసి రైతు సంఘాల అభివృద్ధి గురుంచి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న వేణును కలిసి, ఆయన నిర్వహిస్తున్న విస్తారకుల వ్యాపారం గురుంచి తెలుసుకున్నారు. జిల్లాలోని రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు డిసిఎ ంయెస్ ద్వారా ఎరువులు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్ర సాద్‌తో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో తొగుట రైతు ఉత్పత్తి దారుల సంస్థ చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ రీజనల్ డైరెక్టర్ సంతోష్, సభ్యులు జీడిపల్లి గోవర్ధన్ రెడ్డి,పాత్కుల బాలయ్య,సుతారి రాములు,చాట్లపల్లి నవీన్, సీఈఓ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

కుటుంబ కలహాలతో ఇటీవలే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఓ వ్యక్తి.. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీంర్పూర్ గ్రామంలో జరిగింది. దుబ్బాక ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గంభీర్పూర్ గ్రామానికి మిద్దె ఎల్లయ్య (51) గ్రామంలో వ్యవసాయం, కూలీ పని చేస్తుం డేవాడు. ఆయనకు భార్య ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉండగా.. ఇద్దరు కూతుళ్లకు పెళ్లి చేశాడు. ఈ క్రమంలో ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య డబ్బుల విషయంలో గొడవలు జరగడ ంతో కలహాలు ఏర్పడ్డాయి. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 19న గ్రామ శివారులో పురుగుల మందు తాగాడు. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు దుబ్బాక, సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. అక్కడి నుం డి ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొం దుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. పోలీసులు శవ పరీక్ష నిమిత్తం దుబ్బాక ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్ఐ తెలిపారు.



27న 5కే రన్

నవతెలంగాణ-సిద్దిపేట

ఈనెల 27న సిద్దిపేట టూ టౌన్ పోలీస్, సిద్దిపేట రన్నర్స్ వారి ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించనున్నట్టు సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 27న ఉదయం 5 గంటలకు సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ నుండి 5కే రన్ ప్రారంభవవుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నర్సాపూర్ ఎక్స్ రోడ్, వేములవాడ కమాన్, పత్తి మార్కెట్ యార్డ్, సిద్దిపేట టూ టౌన్ పిఎస్ మరియు వేములవాడ కమాన్ గ్రౌండ్ వరకు రన్నింగ్ నిర్వహిస్తారన్నారు. ఆసక్తిగల వారు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐలు అమర్, విజయభాస్కర్, శ్రీరామ్ , పోలీస్ సిబ్బంది, కౌన్సిలర్లు, నాయకులు వంగ తిరుపతి రెడ్డి, ధర్మవరం బ్రహ్మం, భూంపల్లి శ్రీహరి, గుడాల శ్రీకాంత్, సాకి ఆనంద్, మణిదీప్ రెడ్డి, అక్తర్ పటేల్, చంద్రం, రియాజ్, సత్తిరెడ్డి, రాజిరెడ్డి, జువ్వన కనకరాజు, ఎర్రబోలు రాజిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రాము పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం





నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక ఎంపీపీ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి చిత్ర పటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యదర్శి ఆదిత్య మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసిన ముఖ్యమంత్రికి జిల్లా పంచాయతీ కార్యద ర్శులు, జహీరాబాద్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల్ ప్రెసిడెంట్ బీర్రపా శృతి, శివ, వికాస్, మారుతీ, సమతా, భీంరావు,స్వరాజ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమభదికరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ కార్యదర్శులు, రజనీకాంత్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కల్హేర్

18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిర్గాపూర్ మండల వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ అన్నారు. సిర్గాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బిబిపేట జమ్మల తండా గ్రామంలో కొనసాగ ుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఓపి రిజిస్ట్రేషన్ ట్యాబ్ వన్, ట్యాబ్ టు ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ట్యాబ్ వన్ ట్యాబ్ టులలో ఆన్లైన్లో పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. తర్వాత అయ్యర్ మిషన్‌తో కంటి పరీక్షలు పరీక్షించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అందత్వ నివారణ కోసమే ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయడమే కాకుండా.. ఉచితంగా మందుతలతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేయిస్తున్నారన్నారు. కాబట్టి అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో



వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కంటి వెలుగు పై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇట్టి అవకాశాన్ని స్థానిక గ్రామ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంపు మెడికల్ ఆఫీసర్ అరవింద్, శ్రీరంగం నాథ్, పిహెచ్ఎన్ మేరీ నిర్మల, ఎంపిహెచ్ఎ, రామ్ చందర్, అర్థవట్రిస్ట్ సరిత క్యాంపు డీఈవో ప్రవీణ్, ఏఎన్ఎంలు రామ లక్ష్మి, గంగమణి, ఆశా కార్యకర్తల సుజాత, సాయవ్వ,అంగన్వాడి కార్యకర్తలు పద్మ. తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణ రోడ్ల వెడల్పు కలేనా?

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రద్దీ విధులైన భవాని మందిర్, హనుమాన్ మందిర్ రోడ్లను విస్తారించేందుకు గతంలో పాలక మండలి తీర్మానించిన విషయం తేలసిందే. అనంతరం రోడ్ల అక్రమణకు సంబంధించి మున్సిపల్ అధికారులు కొలతలు కూడా నిర్వహించి మార్కులను ఏర్పాటు చేశారు. ఆయా రోడ్డులను 5 ఫీట్లు ఎంత వరకు వస్తుంది.. దుకాణ సముదాయాల వారికి వారు నిర్మించుకున్న వాటిని తొలగించుకునేందుకు నోటీసులు కూడా ఇచ్చారు. స్వచ్చందంగా తొలగించుకోవాలని.. లేని పక్షంలో తొలగిం చిన ఖర్చును కూడా వసూలు చేస్తామని మున్సిపల్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే గతంలో కూడా ఈ రోడ్లు 50 ఫీట్లు ఉండగా.. పలు దుకాణ సముదాయముల వారు తమ పలుకుబడితో నేటివరకు రోడ్డు విస్తరణను అడ్డుకున్నట్టు విమర్శలు వస్తున్నాయి. రోజు రోజకు జహీరాబాద్ పట్టణ పరిధితో పాటు జనాభ పెరిగిపోతుండంతో.. రోడ్ల విస్తరణ అనివార్యమైంది. గతంలో మున్సిపల్ సమావేశంలో కూడా ఈ రెండు రోడ్లను విస్తరించాలని తీర్మానించారు. ఈ రోడ్లతోపాటు బ్లాక్‌రోడ్, లతీఫ్ రోడ్డులను కుడ విస్తరించనున్నట్టు అధికారులు చెబుతున్నారు. భవాని మందిర్ రోడ్డును శాంతినగర్ అండర్ బ్రిడ్జికి అనుసంధానం చేయడంతో ఈరోడ్డుపై ట్రాఫిక్ సమస్య భాగా పెరిగింది. హనువాన్ మందిర్ రోడ్డును కూడా విస్తరించి.. రింగ్ రోడ్డుకు అనుసంధానం చేయనునున్నట్టు ఇది ఇదివరకు తయారైన మాస్టార్‌ప్లాన్ ఆధారంగానే జరుగుతుందన్నారు. ఈ రోడ్లు వెడల్పు అయితే పట్టణంలో ప్రధాన ట్రాఫిక్ సమస్య పోతుందన్నారు. జహీరాబాద్‌లో మాస్టార్ ప్లాన్ అమలు చేయాలని ఎప్పటి నుండో విజ్ఞప్తులు వస్తున్నాయని కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. అనంతరం వ్యాపారాలను కాపాడుకోనేందుకు వ్యాపారస్తులందరూ కలిసి వివిధ రాజకీయ పార్టీల నాయకుల ద్వారా ఒత్తిడి తేవడంతో.. రోడ్డు విస్తంణ పనులు నాడు తాత్కాలింగా నిలిపివేశాంన్నారు. గతంలో మున్సిపల్ సమావేశంలో రెండు దఫాలు గా రోడ్ల విస్తరణకు ఎకగ్రీవంగా తీర్మానించినా.. నేటికి ప నలు ఎందుకు ప్రారంభించడం లేదని పలువురు ప్రశ్నిస్తు న్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న దని.. కనుక తక్షణమే మాస్టార్ ప్లాన్‌ను అమలు చేయాలని కోరుతున్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-దుబ్బాకరూరల్



అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అచ్చుమాయపల్లి గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. దుబ్బాక ఎస్ఐ బి.మహేందర్ తెలిపిన వివరాలు ప్రకారం.. అచ్చుమా యపల్లి గ్రామానికి చెందిన సోమరం ఆశయ్య (50) కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరూ పిల్లలు ఉన్నారు. కాగా రెండేళ్ల క్రితం కూతురు పెళ్లి చేసి.. 2 నెలల క్రితం ట్రాక్టర్ కొని, ఇల్లు కట్టడంతో తీవ్రం గా అప్పుల పాలయ్యాడు. మృతుడి భార్య బాలవ్వ సోమవారం దుంపలపల్లిలోని వాళ్ల కూతురు ఇంటికి వెళ్ళింది. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు ఈ విషయం గమనించిన పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య బాలవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



చికిత్స పొందుతున్న ఉపసర్పంచ్ భర్తకు జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మీర్ఖాన్‌పేట్ గ్రామ ఉపసర్పంచ్ శివరాంపల్లి లక్ష్మి భర్త భూమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి మంగళవారం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న భూమయ్యను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం రోడ్డు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అతని కుమారుడు రాజు ఉన్నారు.

రైతులను ఇబ్బంది పెడుతున్న సొసైటీ అధికారులు

కాంగ్రెస్ నాయకులు ఏం.అనిల్ కుమార్ ఆరోపణ

నవతెలంగాణ-కొండాపూర్



తరుగు, గోనే సంచులు, తేమతో పాటు వివిధ సాకులు చెప్పి సామాన్య రైతుల వరిధాన్యాన్ని కొనుగోలు చేయకుండా బీఆర్ఎస్ నాయకుల అండదండలతో మల్కాపూర్ సొసైటీ నిర్వాహకులు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నారని మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అనిల్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వడ్ల కొనుగోలు కేంద్రం దగ్గర బీఆర్ఎస్ నాయకుల పెత్తనం ఏంటని ప్రశ్నించారు. మల్కా పూర్ గ్రామంలో 50 నుండి 70 మంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నా రన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల సపోర్ట్‌తో బడా బడా రైతులకు మ్యాచర్ రాకున్నా కోనుగోలు చేస్తున్నారన్నారు. చిన్న సన్న కారు రైతులు రోజుల తరబడి ఆరబెట్టి తీసుకువచ్చినా.. కాంటాలు పెట్టడం లేదన్నారు. తేమ పేరుతో పేదల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తిరిగి పంపించేస్తున్నారని ఆరోపించారు. ఉందని చెప్పి రైతులను వెనక్కి పంపుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. చిన్న రైతులకు 30 నుంచి 40 బ్యాగులు కూడా ఇవ్వడం లేదని.. 5,6 రోజుల తర్వాత ఇస్తున్నారన్నారు. ఇలా రైతులకు గోనే సంచులు ఇవ్వకుండా, తేమ లేకుండా ఎండబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లినా అక్కడ ఏదో సాకు చెప్పి రైతుల్ని వెనక్కి తిప్పడం సరికాదన్నారు. అసలే అకాల వర్షాల వల్ల రైతులు పంట దెబ్బతిని ఓవైపు నష్టపోతుంటే మరోవైపు రైతుల వద్ద రాజకీయం చేయడం ఏంటని ప్రశ్నించారు. కొందరి దగ్గర రెండు మూడు కిలోల నుంచి తరుగు తీస్తూ.. చిన్నచిన్న రైతుల వద్ద ఐదు ఆరు కిలోల తరుగు తీస్తున్నారని ఆరోపించారు. ఇదేంటని రైతులు అడిగితే.. రాసి ఇచ్చింది తీసుకుని పోండి.. లేదంటే వారం నుంచి 15 రోజులు పడతది అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారన్నారు. సంబంధిత మండల అధికారులతో పాటు జిల్లా అధికారులు, కలెక్టర్ స్పందించి అందరికీ ఒకే న్యాయం జరగేలా చూడాలని కోరుతున్నారు. లేని పక్షంలో రైతులతో కలిసి సొసైటీ వద్ద ధర్నా చేస్తామన్నారు.